# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 44 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 05 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 44 04-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




ఫార్మసీ విద్యార్థి నాగాంజలి కన్నుమూత 3 లో

## ఏపీలో మోడీ పర్యటన

### 6న ప్రధాని మోదీ పర్యటన



చెన్నై ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తమిళనాడులోని రామేశ్వరం కేంద్ర బలగాల భద్రతా వలయంలోకి వెళ్ళిపోయింది. క్షేత్రస్థాయి ప్రాంతాలను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధీనంలోకి తీసుకుంది. ఈ నెల 6వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రామేశ్వరం రానున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. రామేశ్వరం–మండపం ప్రాంతాలను కలుపుతూ సముద్రంలో



- తరువాయి 2లో..

## రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు ఆమోదం

- ఎగువ సభలో బిల్లుకు అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు
- అర్ధారాత్రి దాటేవరకూ సభలో విస్తృత చర్చ
- లోక్‌సభలో ఆమోదం పొందిన 24 గంటల తర్వాత రాజ్యసభలో బిల్లుకు ఆమోదం



న్యూఢిల్లీ ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)


కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వక్ఫ్ (సవరణ) బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. బిల్లుకు అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు వచ్చాయి. కాగా, లోక్‌సభలో సజావుగా ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు.. 24 గంటల తర్వాత ఎగువ సభలో కూడా ఆమోదం పొందడం విశేషం. సుదీర్ఘ చర్చ అనంతరం రాజ్యసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అర్ధరాత్రి దాటేవరకూ సభలో విస్తృత చర్చ జరిగింది. మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు వక్ఫ్ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, బిల్లు ముస్లిం ప్రయోజనాలకు హాని కలిగిస్తుందనే ఆరోపణలను తోసిపుచ్చారు. వక్ఫ్ బోర్డు నిర్వహణ, సృష్టి,

- తరువాయి 2లో..

## సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!

**ఎమ్మెల్యేలు ఫిరాయించినా ఉప ఎన్నికలు రావన్న సీఎం!**
**గతంలో కవితపై వ్యాఖ్యలు**
**అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే రేవంత్ ఇప్పుడిలా వ్యాఖ్యానించేవాడు కాదన్న సుప్రీం**


హైదరాబాద్ ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రాష్ట్ర శాసనసభలో చేసిన ప్రకటనపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా ఉప ఎన్నికలు రావని ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం అభ్యంతరం తెలిపింది. గతంలో బీఆర్ఎస్ నాయకురాలు కె. కవితకు బెయిల్

- తరువాయి 2లో..

## ఏపీలో రూ.5వేల కోట్లతో భారీ పరిశ్రమ ఏర్పాటు



అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ లో మరో భారీ పెట్టుబడి వచ్చింది.లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.5,000 కోట్ల పెట్టుబడితో బల్క్ డ్రగ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 7,500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభించనున్నాయి.యువతకు ఉద్యోగాలు కల్పించడానికి ఇలాంటి ప్రాజెక్టులు అవసరం. అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి మండలంలో గల గోరపూడిలో లారస్ ల్యాబ్స్ లిమిటెడ్ రూ.5,000 కోట్లతో బల్క్ డ్రగ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు.ఇక్కడ ఫేజ్–2 సెజ్ భూముల్లో ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు.లారస్

- తరువాయి 2లో..





ఈ నెలలోనే టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

వాట్సాప్‌లనే ఇంటర్ ఫలితాలు

మిగతా 3 లో

## ఈ నెల 7 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్




అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌లోని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు ఈ నెల 7వ తేదీ నుంచి నిలిపివేయనున్నట్లు ఏపీ స్పెషాల్టీ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. ప్రభుత్వానికి ఆసుపత్రుల నుంచి రూ.3,500 కోట్ల బకాయిలు మిగిలి ఉన్నాయని, ఈ మేరకు ఎప్పటి నుంచో ఫిర్యాదు చేస్తున్నా స్పందన లభించలేదని అసోసియేషన్ తెలిపింది. గతేడాది ఏప్రిల్ నెల నుంచి కూడా ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఆసుపత్రుల నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంది.

**ఆర్థిక భారం, ఔషధాల కొరత**

ఆసుపత్రులు నిర్వహణ వ్యయాన్ని భరించలేకపోతున్నాయని, అవసరమైన ఔషధాల సరఫరా నిలిపివేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆసోసియేషన్ ప్రకటించింది. ఉద్యోగుల

- తరువాయి 2లో..

## దేవుని ఆస్తి దోచుకోవడం దేశ ద్రోహం కంటే ఎక్కువ

**-వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదించడం శుభపరిణామం**
**-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజయం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని, ఇది న్యాయం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి

- తరువాయి 2లో..



## ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ భేష్...

### ప్రశంసించిన 'నాకో'

**90వ దశకంలో అనేకమందిని బలిగొన్న ఎయిడ్స్ మహమ్మారి**
**అప్రమత్తమైన ప్రభుత్వాలు**
**క్రమంగా ప్రజల్లోనూ అవగాహన**
**తాజాగా ఎయిడ్స్ నియంత్రణపై నాకో నివేదికలో ఏపీకి ఏడో స్థానం**




అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

90వ దశకంలో హెచ్ఐవీ–ఎయిడ్స్ మహమ్మారి కారణంగా చాలామంది ప్రాణాలు

- తరువాయి 2లో..

## సచివాలయంలో అగ్నిప్రమాదం




అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ సచివాలయం రెండో బ్లాక్‌లో శుక్రవారం నాడు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉండే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగినట్లుగా ప్రాథమిక అంచనా వేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఫైర్ సేఫ్టీ సిబ్బందికి ఎస్పీఎఫ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. వెంటనే సచివాలయంలోని రెండో బ్లాక్ వద్దకు చేరుకుని మంటలను ఫైర్ సేఫ్టీ సిబ్బంది అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదవశాత్తూ ఈ సంఘటన జరిగిందా కుట్ర కోణం ఏమైనా ఉందా అనే కోణంలోనూ పోలీసులు

- తరువాయి 2లో..

## రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు

**యర్రబాలెంలో 248 కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేష్**



మంగళగిరి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బహిరంగ మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై పేద ప్రజలకు శాశ్వత హక్కు కల్పిస్తున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 'మన ఇల్లు-

- తరువాయి 2లో..

## కోరుకున్న చోట కార్పొరేట్ విద్య...

**ముస్లిం విద్యార్థుల ఉన్నతికి ఊతం**



ఒంగోలు ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పదో తరగతి పూర్తి చేసుకున్న ముస్లిం విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఉచితంగా ఉన్నత విద్య అందనుంది. కార్పొరేట్ కళాశాలల్లో కోరుకున్న కోర్సుల్లో చేరే అవకాశాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించింది. ఇంటర్ చదువుతో పాటు జేఈఈ నీట్ శిక్షణ అందించేలా సన్నాహాలు చేస్తోంది. రానున్న విద్యాసంవత్సరం నుంచి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఈ ఏడాది పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు త్వరలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. అందులో ప్రతిభ చూపిన విద్యార్థులందరూ పథకానికి

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## దాడి కోసం సాకుల వెతుకులాట

**ఇరాన్ అణు కార్యక్రమం గురించి మార్చి 25న ఆసక్తికరమైన నివేదిక ఒకటి వెలుగులోకి వచ్చింది. బయట అంతగా ప్రచారంలోకి రాని ఆ నివేదిక, అమెరికాకు చెందిన 18 ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కలిసి రూపొందించింది. వాటిలో సీఐఏ, పెంటగాన్ డిఫెన్స్ ఇంటెలిజెన్స్, అమెరికా నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ వంటివి ఉండటం గమనించదగ్గది. ఆ నివేదికను బట్టి, ఇరాన్ అణ్వస్త్రాలను తయారు చేయడం లేదు, చేయాలని కూడా అనుకోవటం లేదు.**

ఇది ఇరాన్ నాయకత్వం స్వయంగా చెప్తున్న విషయమే! అయి నప్పటికీ అమెరికా నాయకత్వం, ఇజ్రాయెల్‌తో పాటు, అమెరికా ఆదేశాల ప్రకారం వ్యవహరిస్తుందా అనిపించే ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అణుశక్తి పర్యవేక్షణ సంస్థ ఇందుకు విరుద్ధమైన వాదనలు చేస్తూ వస్తున్నాయి. అణ్వస్త్రాల ఉత్పత్తికి వీలు లేదని అమెరికా హెచ్చరిస్తుండగా, అసలు శాంతియుత ఉపయోగానికా లేక ఆయుధాల కోసమా అనే దానితో నిమిత్తం లేకుండా అణు పరిశోధనలనే సహించబోమని ఇజ్రాయెల్ వాదిస్తున్నది.

**చర్చలకు సిద్ధం అంటున్నప్పటికీ...**

వాస్తవానికి ఇరాన్ అణు పరిశోధనా కేంద్రాలన్నీ ఐక్యరాజ్య సమితి అణుసంస్థ పర్యవేక్షణలో ఎప్పటి నుంచో ఉన్నాయి. తమ పరిశోధనలు, వాటి నియంత్రణల విషయమై పాశ్చాత్య దేశాలతో చర్చలకు సిద్ధమని గతంలోనూ ప్రకటించిన ఇరాన్ నాయకత్వం, నిరుడు ఇజ్రాయెల్‌తో క్షిపణుల రూపంలో ప్రతి దాడుల తర్వాత మరొకమారు స్పష్టం చేసింది. అటువంటి అంగీకార పత్రం 'జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ (జేసీపీఓఏ) పేరిట 2015 నుంచి ఉండేది కూడా!

కానీ ట్రంప్ పోయినమారు అధ్యక్షునిగా ఉన్నప్పుడు అమెరికా దాని నుంచి ఏకపక్షంగా ఉపసంహరించుకున్నది. ఇపుడు తిరిగి ఆ విషయమై చర్చలకు యూరోపియన్ దేశాలు సుముఖంగా ఉన్నా ఇజ్రాయెల్ అంగీకరించటం లేదు. అమెరికా ఒకవైపు చర్చలంటూ, మరొకవైపు బాంబింగ్ అని బెదిరిస్తున్నది. అయితే చర్చలు మధ్యవర్తుల ద్వారా తప్ప ప్రత్యక్షంగా జరిపే ప్రసక్తి లేదని ఇరాన్ స్పష్టం చేస్తున్నది. దీన్నిబట్టి అర్థమవుతున్నదేమిటి? అమెరికా, ఇజ్రాయెల్‌లకు కావలసింది ఇరాన్ శాంతియుత వినియోగానికైనా సరే అణు పరిశో ధనలు జరుపుకొనేందుకు వీలు లేదు. ఇరాన్ నుంచి అమెరికాకు మధ్య సుమారు 7,000 మైళ్లు, యూరప్‌తో సుమారు 1,500 మైళ్ల దూరం ఉంది. ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయనుకున్నా వాటి నుంచి ముప్పు ఉండేది మొదట యూరప్‌కు.

అయినప్పటికీ ఇరాన్ ప్రతిపాదించిన ప్రకారం చర్చలకు వారు సిద్ధంగా ఉన్నారు. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగం అమెరికాపై చేయాలంటే వాటిని అంతదూరం మోసుకుపోగల దీర్ఘశ్రేణి క్షిపణులు, బాంబర్లు అవసరం. ఇరాన్ వద్ద ఇటు అణ్వస్త్రాలుగానీ, అటు క్షిపణులూ బాంబర్లుగానీ లేవని అమె రికాకు తెలుసు. అదే సమయంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌ల వద్ద అవన్నీ వేలాదిగా ఉన్నాయి.

అయినప్పటికీ ఎందుకీ వైఖరి? ఇక్కడ అర్థమవుతుంది రహస్యం. ఇరాన్ భౌగోళికంగా పశ్చిమాసియాలో భాగం. ఆ ప్రాంతం యావత్తూ పాశ్చాత్య శక్తులకు రెండు కారణాల వల్ల ముఖ్యమైనది. ఒకటి %-% తమ సామ్రాజ్యవాద భౌగోళిక వ్యూహాల దృష్ట్యా. రెండు, ఇరాన్ సహా ఆ ప్రాంతపు దేశాలన్నింటా గల అపారమైన చమురు నిక్షేపాలు. గాజా యుద్ధం ముమ్మరంగా సాగుతుండిన రోజుల్లో ఇజ్రాయెల్ తాము గాజాతో ఆగబోమని, మొత్తం పశ్చిమాసియా చిత్రాన్నే మార్చివేయగలమని ప్రకటించింది.

ఆ మార్పులో భాగంగా ఇరాన్ ప్రస్తుత నాయకత్వాన్ని లేకుండా చేయగలమని బాహాటంగా హెచ్చరించింది. ఇరాన్‌లో ప్రస్తుత నాయకత్వం పట్ల ప్రజలలో కొంత అసంతృప్తి ఉన్న మాట నిజం. కానీ ఆ స్థాయి ఎక్కడైనా మామూ లుగా ఉండేదేగానీ తీవ్రమైనది కాదు. అటువంటిది ఉంటే ప్రజాగ్రహంతో ఇరాన్ షా 1979లో పతనమైనట్లు జరిగేది. లేదా యూరప్‌లోని జార్జియా, ఉక్రెయిన్, కిర్గిజ్‌స్థాన్, యుగోస్లావియా వంటి దేశాలలో సీఐఏ ప్రోత్సాహంతో 'కలర్ రివల్యూషన్స్' పేరిట ప్రభుత్వాలను కూలదోయటం, దేశాలనే చీల్చటం చేసినట్లు జరిగి ఉండేది. కానీ అవేవీ సాధ్యం కాగల పరిస్థితులు ఇరాన్‌లో లేవు.

నేను ఒకసారి వారం రోజులపాటు ఇరాన్‌లో ఉండటం తటస్థించింది. అంతకు ముందు మొహమ్మద్ రజా పహ్లవీ చివరి నియంతగా ఉండిన కాలంలో, ఇండియాలోని పలు నగరాలలో చదువుతుండిన ఇరానియన్ విద్యార్థులు మా జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ)కి వచ్చి కొద్ది రోజుల చొప్పున హాస్టళ్లలో బస చేసి, షా పాలన పట్ల నిరసనలు ప్రకటించి వెళుతుండేవారు.

అలాగే పాశ్చాత్య దేశాల పన్నుగడల పట్ల ఆ ప్రజల వ్యతిరేకతలు ఎంతటివో కూడా వారి ద్వారా తెలుస్తుండేవి. షా ప్రభుత్వంతోపాటు పహ్లవీ వంశ రాచరికం కూలిన దశాబ్దాల అనంతరం సైతం పాశ్చాత్య శక్తుల పట్ల వ్యతిరేకతలు ఎంతమాత్రం మారలేదని నేనక్కడ ఉన్న రోజులలో అర్థమైంది. అందుకు కారణం తమ పట్ల అమెరికా కూటమి విధానాలుగానీ, ఇజ్రాయెల్ కేంద్రిత వ్యూహాలుగానీ మారక పోవటమే!

**ఇరానే ఎందుకు లక్ష్యం?**

పాలస్తీనా సమస్యపై అరబ్ దేశాలకు, ఇజ్రాయెల్‌కు మధ్య యుద్ధాలలో ఇజ్రాయెల్ గెలవటం, ఈజిప్టు నేత గమాల్ అబ్దుల్ నాసర్ మృతితో పాన్ అరబిజం బలహీన పడటంతో అరబ్ రాజ్యా లకు ఇజ్రాయెల్ పట్ల రాజీ వైఖరి, అమెరికా కూటమి పట్ల సఖ్యత మొదలయ్యాయి. ఇజ్రాయెల్‌ను గుర్తించి దౌత్య సంబంధాలు నెల కొల్పుకోసాగాయి. పాలస్తీనాను నెమ్మదిగా మరచిపోయాయి.

పాలస్తీనా నాయకుడు అరాఫత్ 2004లో మృతి చెందిన తర్వాత కొత్తగా అధికారానికి వచ్చినవారు అమెరికా, ఇజ్రాయెల్‌లకు పూర్తిగా మచ్చిక అయిపోయారు. హమాస్ కారణంగా ఇటీవలి యుద్ధం తలెత్తకపోయి ఉంటే బహుశా పాలస్తీనా విషయం అన్నదే క్రమంగా మరుగున పడేది. అరబ్ రాజ్యాలన్నీ పాలస్తీనాను ఇంచుమించు వదిలివేయగా, బలమైన మద్దతుగా నిలిచిన దేశం ఇరాన్.

ఆసక్తికరం ఏమంటే, సున్నీ ముస్లిం దేశమైన పాలస్తీనాను సున్నీ అరబ్ రాజ్యాలు వదలివేయగా, షియా రాజ్యమైన ఇరాన్ వారి వెంట నిలిచింది. వారికి ఇరాన్ కనీసం పొరుగు దేశమైనా కాదు. పాలస్తీనా సమస్యతో తనకేమి సంబంధం అని భావిస్తే అడిగేవారు లేరు. అయినా ఇటువంటి వైఖరి తీసుకోవటం ఇజ్రాయెల్, అమెరికాలకు ఎంత మాత్రం సరిపడనిది అయింది. ఇరాన్‌తో అరబ్ దేశాలకూ సున్నీ%-%షియా భిన్నత్వం కారణంగా అరకొర సంబంధాలు మాత్రమే ఉన్నాయి. ఈ మొత్తం పరిస్థితుల మధ్య పశ్చిమాసియాలో ఇరాన్ ఒక్కటే ఇజ్రాయెల్, అమెరికాలకు ఏకైక శత్రు దేశంగా మిగిలింది. లెబనాన్, సిరియా, హిజ్బుల్లా, హౌతీలను ఏదో ఒక విధంగా దారికి తెచ్చు కోవచ్చు. కానీ ఇరాన్ సాధారణమైన శక్తి కాదు. అది గాక దాని వెంట రష్యా, చైనా ఉన్నాయి. పైపెచ్చు ఇటీవల ఉమ్మడి సైనిక విన్యాసాలు జరిపాయి. అణు రంగం విషయమై కూడా త్రైపాక్షిక చర్చలు నిర్వహించాయి. అణు ఇంధనం ఇరాన్ రియాక్టర్లలో ప్రస్తుతం 60 శాతం మేరకు శుద్ధి అయి ఉంది. శాంతియుత వినియోగానికి అది అవసరం. అణ్వస్త్రాల కోసం 90 శాతం శుద్ధి కావాలి. ఆ స్థాయికి వెళ్లగల సాంకేతిక శక్తి ఇరాన్‌కు ఉంది. కానీ అటువంటి ఆయుధాల తయారీ ఇస్లాంకు వ్యతిరేకమంటూ పాతికేళ్ల క్రితం ప్రకటించిన అధినాయకుడు అలీ ఖమేనీ ఇప్పటికీ అందుకు కట్టుబడి ఉన్నారు. అయినప్పటికీ ఇజ్రాయెల్, అమెరికాలు యుద్ధం చేయదలచిన వారికి సాకులు కరవా అన్నట్లు ప్రవర్తిస్తున్నాయి.

### ఏపీలో మోడీ పర్యటన

నిర్మించిన పాంబన్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఆ తర్వాత రామేశ్వరంలోని రామనాథ స్వామివారిని దర్శించుకుంటారు. ఆ తరువాత బస్టాండు సమీపంలో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. సుమారు 3 గంటల పాటు ఆయన రామేశ్వరంలోనే గడపన్నారు. ఇందుకోసం స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రధానమంత్రి భద్రతా విభాగం అధికారులు ముందుగా రామేశ్వరానికి చేరుకుని, ప్రధాని పాల్గొనే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రధాని ప్రయాణించే మార్గాల్లో చేపట్టాల్సిన అదనపు భద్రతపై పోలీస్ ఉన్నతాధికారులకు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో రామనాథపురం జిల్లా ఎస్పీ సతీష్, జిల్లా రెవెన్యూ అధికారి రాజ్ మనోహరన్, ప్రజాపనుల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రధాని ప్రత్యేక భద్రతా విభాగం అధికారులు అన్ని విభాగాల ఉన్నతాధికారులతో శుక్రవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మరోవైపు గురువారం నుంచే రామేశ్వరం ప్రాంతం ప్రధాని భద్రతా విభాగం అధికారుల కనుసన్నుల్లోకి వెళ్ళిపోయింది. రామేశ్వరంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ బస్టాండు వద్ద నిర్మించిన వేదికను బాంబు స్క్వాడ్ తనిఖీ చేసింది. ప్రధాని వచ్చి వెళ్ళే రహదారి మార్గంలో సుమారు 20 కిలోమీటర్ల మేర రోడ్డుకిరువైపులా బారికేడ్లను అమర్చారు. ప్రధాని పర్యటన సందర్భంగా పాంబన్‌లోని మసీదు మినర్వాను టార్పాలిన్‌తో కప్పివేయడం చర్చకు దారి తీసిన నేపథ్యంలో.. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం దానిని తొలగించాలని ఆదేశించింది. కొత్త పాంబన్ వంతెన ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలోని మసీదు మినర్వాలను టార్పాలిన్‌తో కప్పివేశారని, ఇలాంటి చర్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని స్థానిక ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మినర్వాపై ఉంచిన టార్పాలిన్‌ను తొలగించారు.

### రాజ్యసభలో వక్ఫ్ బిల్లుకు ఆమోదం

లబ్ధిదారులు అంతా ముస్లింలే ఉంటారని, ముస్లిమేతరులు దాని వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేరని నొక్కి చెప్పారు. ఈ బిల్లు మతానికి సంబంధించినది కాదన్న మంత్రి... ఆస్తి, దాని నిర్వహణకు సంబంధించినదని, అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా పెట్టుకుందని స్పష్టం చేశారు. ఒక ఆస్తిని వక్ఫ్‌గా ప్రకటించే ముందు యాజమాన్య రుజువు అవసరం అవుతుందని ఆయన అన్నారు. ఇక చర్చ సందర్భంగా మంత్రి రిజిజు, మరో కేంద్ర మంత్రి అమిత్ షా నిన్న వక్ఫ్ లేబుల్ చేయబడిన ఆస్తుల జాబితాను ప్రకటించారు. వాటిలో ఢిల్లీలోని లుటియెన్స్ జోన్‌లోని ఆస్తులు, తమిళనాడులోని 400 సంవత్సరాల పురాతన ఆలయం, ఫైవ్ స్టార్ స్థాపన కోసం భూమి, పాత పార్లమెంట్ భవనం కూడా ఉన్నాయి. కాగా, లోక్‌సభలో వక్ఫ్ బిల్లుకు మొత్తం 288 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయగా, 232 మంది దీనిని వ్యతిరేకించిన విషయం తెలిసిందే. 12 గంటల పాటు సాగిన ఈ సుదీర్ఘ చర్చ అనంతరం, అర్ధరాత్రి తర్వాత స్పీకర్ ఓం బిర్లా బిల్లుపై ఓటింగ్ నిర్వహించడం, ఆమోదం పొందడం జరిగింది. పార్లమెంట్‌లో ఆమోదం పొందిన ఈ బిల్లు తదుపరి రాష్ట్రపతి ఆమోదానికి పంపించడం జరుగుతుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారుతుంది. ఈ ప్రతిపాదిత చట్టం వక్ఫ్ ఆస్తులను నియంత్రించే 1995 చట్టాన్ని సవరించడం లక్ష్యంగా పెట్టుకుంది.

### సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం!

మంజూరు చేసినప్పుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయనకు కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయకుండా వదిలేయడం తప్పయిపోయినట్టుంది అని ఆగ్రహం వెలిబుచ్చింది. జస్టిస్ బి.ఆర్. గవాయి, జస్టిస్ ఎ.జి. మసిహ్ లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన నేపథ్యంలో వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.
సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరం వాదనలు వినిపిస్తూ, సుప్రీంకోర్టు విచారణలో ఉన్న అంశంపై సభలో చర్చించవద్దని ఒక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోరినా, ముఖ్యమంత్రి తన ప్రకటనను కొనసాగించారని కోర్టుకు తెలిపారు. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను సుందరం కోర్టుకు వినిపించారు. "సభ్యులెవరూ ఉప ఎన్నికల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పీకర్ తరపున నేను చెబుతున్నాను. ఎటువంటి ఉప ఎన్నికలు రావు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కోరుకున్నా ఉప ఎన్నికలు జరగదు. వారు ఇక్కడకు వచ్చినా, అక్కడే ఉన్నా ఉప ఎన్నికలు ఉండవు" అని ముఖ్యమంత్రి అన్నట్లు సుందరం కోర్టుకు వివరించారు. స్పీకర్ తన తరపున ముఖ్యమంత్రి మాట్లాడుతున్నా మౌనంగా ఉండిపోయారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటనను జస్టిస్ గవాయి తప్పుబట్టారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్/కార్యదర్శి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్విని ఉద్దేశించి, గతంలో కవితపై వ్యాఖ్యలు చేసినప్పుడే రేవంత్ రెడ్డిపై తాము చర్యలు తీసుకుని ఉండి ఉంటే, ఇప్పుడిలా వ్యాఖ్యానించి ఉండేవాడు కాదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. "గత అనుభవాల దృష్ట్యా అయినా ముఖ్యమంత్రి కొంత సంయమనం పాటించాల్సింది కదా? ఆ సమయంలో మిమ్మల్ని (రేవంత్ రెడ్డి) విడిచిపెట్టి, కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోకుండా మేము తప్పు చేశామా? రాజకీయ నాయకులు ఏ పార్టీకి చెందినవారు అనే దాని గురించి మేము పట్టించుకోం. కానీ ఇప్పటికే ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్న వ్యక్తి... సంవత్సరం కూడా గడవకముందే మళ్లీ అలాంటి స్వరం వినిపించడం సరికాదు" అని న్యాయమూర్తి అన్నారు. సుప్రీంకోర్టు స్వీయ నియంత్రణ పాటిస్తుందని, ఇతర వ్యవస్థల్లోనూ అలాంటి స్వీయ నియంత్రణనే సుప్రీం కోర్టు ఆశిస్తుందని స్పష్టం చేశారు. అంతకుముందు బుధవారం జరిగిన విచారణలో కూడా న్యాయవాది ఆర్యమా సుందరం ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వివాదాస్పద ప్రకటనలు చేయకుండా ముఖ్యమంత్రిని హెచ్చరించాలని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీకి జస్టిస్ గవాయి సూచించారు. గత ఏడాది ఆగస్టులో ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె. కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకి బదిలీ అయినందునే కవిత ఐదు నెలల్లో బెయిల్ తెచ్చుకున్నారని ఆయన వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది.

### ఏపీలో రూ.5వేల కోట్లతో భారీ పరిశ్రమ ఏర్పాటు

సంస్థ 2007 నుంచి విశాఖ పరిసర ప్రాంతాల్లో రూ.6,500 కోట్లు పెట్టుబడి పెట్టింది,యూనిట్లు స్థాపించారు. వీటి ద్వారా సుమారు 7,500 మందికి ఉపాధి లభిస్తోంది. గోరపూడిలో కొత్త యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించనుంది.లారస్ సంస్థ సీఈవో చావా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ యూనిట్ ద్వారా ఫర్మెంటేషన్, క్రాప్ సైన్స్ కెమికల్స్, గ్రీన్ కెమిస్ట్రీ వంటి ప్రత్యేక రసాయనాలను తయారు చేస్తుందన్నారు చంద్రబాబు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వేగంగా కల్పించాలని భూ కేటాయింపులతోపాటు అన్నివిధాలా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. సాధ్యమైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలి అన్నారు.

### ఈ నెల 7 నుంచి ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

వేతనాలు, మెడికల్ ఎక్విప్‌మెంట్ కొనుగోలు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించలేని స్థితికి ఆసుపత్రులు చేరుకున్నాయని తెలిపింది. పేషెంట్లకు అందాల్సిన సేవలు నిలిచిపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆసుపత్రుల యాజమాన్యాలు విజ్ఞప్తి చేశాయి.

**అత్యవసర నిధుల అవసరం**

ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీసం రూ.1,500 కోట్ల నిధులు విడుదల చేయాలని హాస్పిటల్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మొత్తాన్ని విడుదల చేస్తేనే ఆసుపత్రులు కొంతవరకు కొనసాగించగలుగుతాయని స్పష్టంచేసింది. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. పేద ప్రజలకు అందే ఆరోగ్య సేవలు నిలిచిపోతే అనారోగ్య సమస్యలు పెరిగే ప్రమాదముందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వం స్పందన, భవిష్యత్తు పరిణామాలు**

ఈ విషయంపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన చేయలేదు. కానీ, ఆసుపత్రుల నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పేద రోగులకు తీవ్ర ఇబ్బందులు కలిగించే అవకాశముంది. ఆసుపత్రుల సేవలు నిలిపివేస్తే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందే పేద ప్రజలు అధికంగా ప్రభావితమవుతారు. ప్రభుత్వ వైద్య సంరక్షణ వ్యవస్థ ఎలా స్పందిస్తుందన్నది తేలాల్సి ఉంది. త్వరలోనే ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్చలు ప్రారంభించాలని ప్రజలు, వైద్య వర్గాలు ఆశిస్తున్నారు.

## దేవుని ఆస్తి దోచుకోవడం దేశ ద్రోహం కంటే ఎక్కువ

తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. శుక్రవారం నాడు ఆయన ఈ ట్వీట్ చేశారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సంస్కరణకు మద్దతు ఇచ్చిన ప్రతి ఎంపీకి, అలాగే వారి మద్దతుకు ముస్లిం సమాజానికి కూడా తాను కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు. తాను 2008–2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. కొత్త 'ఉమీద్ ' చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

### ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ భేష్...

కోల్పోయారు. అనేక కుటుంబాలు సామాజికంగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వాలు జాగ్రత్తపడి నివారణ చర్యలు తీసుకోవడం, ఎయిడ్స్ కు మందులు రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల ఈ ప్రాణాంతక వ్యాధి నెమ్మదించింది.తాజాగా, ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ మంచి పనితీరు కనబర్చినట్టు కేంద్రం చెప్పింది. నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) నివేదికలో ఏపీ ఏడో స్థానంలో నిలిచింది. గత ఏడాది ఏప్రిల్–డిసెంబర్ మధ్య ఏపీ శాక్స్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) మంచి పనితీరు కనబర్చినట్టు నాకో చెప్పింది. ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ కృషి చాలా బాగుందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, ఎయిడ్స్ మహమ్మారిని తగ్గించడానికి కృషి చేసిన ఏపీ శాక్స్ పీడీని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మెచ్చుకున్నారు.ఇప్పుడు ఈ కథనాన్ని మరింత ఆకర్షణీయంగా, మరింత మానవ–శైలిలో వ్రాద్దాం 90వ దశకంలో హెచ్ఐవీ–ఎయిడ్స్ మహమ్మారి ఎంత భయానకంగా ఉండేదో మనందరికీ తెలుసు. చాలామంది ప్రాణాలు కోల్పోయారు, కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రభుత్వాలు జాగ్రత్తగా చర్యలు తీసుకోవడం, మందులు రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం వల్ల ఈ వ్యాధి చాలా వరకు అదుపులోకి వచ్చింది.ఇప్పుడు ఏపీకి ఒక గుడ్ న్యూస్. ఎయిడ్స్ ను తగ్గించడంలో ఏపీ మంచి పనితీరు కనబరిచిందని కేంద్రం చెప్పింది.ం

### సచివాలయంలో అగ్నిప్రమాదం

విచారణ జరుపుతున్నారు. సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, టూరిజం మంత్రి కందుల దుర్గేష్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, హోం మంత్రి వంగలపూడి అనిత పేషీలు ఉన్నాయి. తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరగడంతో సిబ్బంది ఎవరూ కార్యాలయం లోపల లేరు.

**ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిఎం**

సచివాలయంలో అగ్ని ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. రెండో బ్లాక్?లో అగ్నిప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన సీఎం ప్రమాదం జరిగిన తీరుపై అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రమాద కారణాలను సీఎం చంద్రబాబుకు సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్?కుమార్ గుప్తా వివరించారు.

### రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు

మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో ఉన్నత పాఠశాల పక్కన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది పేద కుటుంబాలకు బట్టలు పెట్టి శాశ్వత ఇళ్ల పట్టాలు అందజేశారు. మొదట బొక్కసం సంధ్య, పూర్ణచంద్రరావు దంపతులకు బట్టలు పెట్టి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. మధ్యాహ్నం నీరుకొండ గ్రామానికి చెందిన 99 కుటుంబాలు, మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన 199 మంది కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. శుక్రవారం నాడు మొత్తం 546 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "జీవితంలో మనం తీసుకున్న కొన్ని నిర్ణయాలు మనల్నే మార్చివేస్తాయి. 2019 ఎన్నికల్లో నేనొక నిర్ణయం తీసుకున్నా. నాకు పరిచయం లేని నియోజకవర్గంలో పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నా. ఆ నియోజకవర్గం పేరే మంగళగిరి. ఆనాడు అతి తక్కువ సమయం ఉన్నందున నేనేంటో మీకు తెలియదు, మీరేంటో నేను తెలుసుకోలేకపోయా. నేనొచ్చిన 20 రోజులకే ఎన్నికలు ముగిశాయి. 5,300 ఓట్ల తేడాతో ఆనాడు నేను ఓడిపోయా. ఓడిపోయిన రోజు బాధకలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసిపెంచింది. కష్టపడి మంగళగిరి ప్రజల మనస్సు గెలుచుకోవాలని ఆనాడు నిర్ణయించుకున్నా. ఏ మెజార్టీతో ఓడిపోయానో దానిపక్కన సున్నా పెట్టుకుని గెలవాలనే లక్ష్యంతో ఓడిపోయిన మరుసటి రోజు నుంచి మీకోసం పని చేశా" అని చెప్పారు. "తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో మంగళగిరిలో దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఎన్టీఆర్ సంజీవని పేరుతో తాడేపల్లి, మంగళగిరితో క్లినిక్ తో పాటు దుగ్గిరాలలో మొబైల్ క్లినిక్ పెట్టి ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాం. ఇప్పటికీ మందులు కూడా అందిస్తున్నాం. నీటి సమస్య ఉంట వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ అందించాం. ఇంట్లో పెళ్లి జరిగితే బట్టలు పెట్టాం. నిరుపేద కుటుంబాలు సొంత కాళ్లపై నిలబడాలనే ఆలోచనతో తోపుడు బండ్లు అందించాం. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం కుట్టుమిషన్ శిక్షణ అందించడంతో పాటు వారికి కుట్టుమిషన్లు కూడా అందించడం జరిగింది. కోవిడ్ సమయంలో ఆక్సిజన్, మందులు సరఫరా చేశాం. అమెరికా డాక్టర్ల ద్వారా ఆన్ లైన్ లో చికిత్స కూడా అందించాం. అవసరమైన మందులు ఇచ్చాం. ఈ విధంగా మంగళగిరి ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం" అని లోకేష్ వివరించారు. "2024లో జరిగిన ఎన్నికల్లో అందరికీ దిమ్మతిరిగే విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. శాసనసభకు పంపించారు. 2024 ఎన్నికల ముందు రచ్చబండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలను కలిశాను. అక్కడ పార్టీ జెండాలు, బ్యాక్ డ్రాప్ లు లేవు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని ఆనాడు స్పష్టమైన హామీ ఇచ్చా. రెండున్నర దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఆనాడు ప్రజలు నన్ను కోరారు. మూడు విడతలుగా ఇంటి పట్టాలు అందిస్తామని చెప్పా. సులభంగా చేసే వాటిని ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటి విడతగా అందిస్తాం. ఎండోమెంట్ భూములు, రైల్వే భూముల విషయంలో కొంచెం సమయం పడుతుందని చెప్పా. అతి కష్టమైన పని కాలువ, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వడం. అందరితో చర్చించేందుకు రెండు, మూడేళ్ల సమయం పడుతుందని, కానీ నేను చేసి తీరతానని ఆనాడు హామీ ఇచ్చా" అని ఆయన గుర్తు చేశారు. "ప్రజాప్రభుత్వం ఏర్పడి 10 నెలలైంది. పది నెలల్లో మొత్తం ఎన్యూమరేషన్ చేశాం. ఇంటి కొలతలు తీశాం. అధికారులు, అన్ని పార్టీల నాయకులు వచ్చారు. కొలతలు తీసి వివరాలు కనుక్కున్నారు. తర్వాత నేనే స్వయంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, గౌరవ ముఖ్యమంత్రితో అనేకసార్లు చర్చించి, ఏకంగా కేబినెట్ కు తీసుకెళ్లి, కేబినెట్ ఆమోదం తెలిపిన తర్వాతనే ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. అందరూ ఒక్కసారి గుండెపై చేయిపెట్టి ఆలోచించాలి. గత రెండున్నర దశాబ్దాల కల ఇది. అనేక మంది నాయకులను మీరు కలిశారు. జిరాక్స్ ప్రింటింగ్ లకే ఎక్కువ ఖర్చు అయింది. అలాంటిది మేం కష్టపడి, మీ దగ్గర బాటిల్ నీళ్లు కూడా తాగకుండా, మీ కోసం కష్టపడి, అవినీతికి తావులేకుండా ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. మొదటి విడతలో మార్కెట్ లో రూ.వెయ్యి కోట్ల విలువైన ఆస్తిపై శాశ్వత హక్కు కూటమి ప్రభుత్వం అందజేస్తోంది" అని లోకేష్ తెలిపారు. "నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఆనాడే చెప్పా. వంద పడకల ఆసుపత్రి కోసం కేబినెట్ లో అడిగితే ఎవరూ కాదనలేకపోయారు. దానికి కారణం.. మీరు నాకిచ్చిన మెజార్టీ. దేవాలయ అభివృద్ధికి నిధులు అడిగేత కాదనలేకపోయారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్.. చివరకు భూగర్భ కరెంట్ కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తాం. దీనికి కారణం మీరు నాకిచ్చిన మెజార్టీ. మీరు నాపైనా భరోసాతో గెలిపించారు. నాపై బాధ్యత పెట్టారు. అహర్నిశలు మీ గురించే ఆలోచిస్తున్నా. మీ తరపున పనిచేస్తున్నా. చేయాల్సిన అనేక కార్యక్రమాలు ఉన్నాయి" అని తెలిపారు. "ఓ వైపు సూపర్ సిక్స్ కార్యక్రమాలతో పాటు మంగళగిరిలో పార్క్ లు, చెరువుల అభివృద్ధితో పాటు కల్యాణ మండపాలు, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, హ్యాండ్ లూమ్ క్లస్టర్ ఏర్పాటుచేసి నేనిచ్చిన హామీలు నిలబెట్టుకుంటా. వంద పడకల ఆసుపత్రికి ఏప్రిల్ 13 న శంకుస్థాపన చేసి ఏడాదిలో ఏప్రిల్ 13, 2026న ప్రారంభిస్తాం. కూటమి ప్రభుత్వంలో మేం అందరం మీ కోసం వచ్చాం, మీకు సేవ చేసేందుకు వచ్చాం, మీకోసం పోరాడేందుకు వచ్చాం. అహర్నిశలు మీ కోసం కష్టపడతాం. మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది" అన్నారు. "ఎన్నికలప్పుడు అందరం సర్వేలు చేస్తాం. సర్వేలో కుప్పం కంటే మంగళగిరి వెనుకబడి ఉంది. ఎంత పని చేశావు.. మంగళగిరి వెనుకబడి ఉందని బాబు చెప్పారు. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని ఆయనకు చెప్పా. అప్పుడు ఎగతాళి చేశారు. కుటుంబ సభ్యులం అందరం ఉన్నాం. మీరెప్పుడైతే మెజార్టీ చూపించారో, బాబు డిసైడ్ అయిపోయి కష్టపడ్డారని ప్రశంసించారు. మీ దగ్గర నుంచి మిగతా నియోజకవర్గాలు నేర్చుకోవాలని చెప్పారు. దానికి కారణం మీరు నాపై చూపించిన ప్రేమ, అభిమానం. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని పని చేస్తాను" అని లోకేష్ చెప్పారు.

## కోరుకున్న చోట కార్పొరేట్ విద్య...

అర్హులవుతారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. ఇందుకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డు నుంచి ప్రభుత్వం భరిస్తుంది.జిల్లా వ్యాప్తంగా ఇటీవల 29,602 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాశాడు, వీరిలో 14,994 బాలురు.. 14,608 మంది బాలికలున్నారు. అందులో సుమారు ఆరు వేల మంది వరకు ముస్లిం విద్యార్థులున్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధిస్తే వీరందరికీ ఉచితంగా కార్పొరేట్ విద్య అందుతుంది. పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి వినియోగించుకుంటే వెనుకబడిన ఆరు వేల మంది పేద ముస్లిం విద్యార్థులకు ఈ పథకం వరం కానుంది.



# అట్టహాసంగా అమరావతి వీధి చిత్రకళ ప్రదర్శన

## వందలాది కళాకారుల చిత్ర రూపాల ప్రదర్శన

## రూ.1,01,116లు ధర పలికిన సిఎం గీసిన చిత్రం

## కొనుగోలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణంరాజు

**అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయక్వంలో కళలకు పూర్వ వైభవం వస్తుందన్న విశ్వాసం ఈ వేడుకల నిర్వహించడం ద్వారా తేటతెల్లం అయిందని సాజన్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక సెంట్రల్ జైలు ప్రధాన రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన అమరావతి వీధి చిత్రకళ ప్రదర్శనను అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ చిత్ర కళా ప్రదర్శనల్ని వీక్షించేందుకు వచ్చిన ఇక్కడ అందరిలో సంతోషం నిండిరదని, రాష్ట్రంలో కళలకి, కళాకారులకి పూర్వ వైభవం ఖచ్చితంగా వస్తుందని పేర్కొన్నారు. కళలకి పుట్టినిల్లు అయిన రాజమహేంద్రవరంలో ఈ ప్రదర్శన నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదన, అందుకు అనుగుణంగా ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఏర్పాటు చేసిన విధానం అభినందనీయం అన్నారు. అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఎంతో స్ఫూర్తి వంతమైన విధానంలో ఏర్పాట్లు చేసిన తేజస్విని ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందనన్నారు. ఈ ప్రదర్శన చూడడంతో పాటు కళలని, కళాకారులని ప్రోత్సహిస్తూ వాటిని కొనుగోలు చేయాలని కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వంను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కళా ప్రదర్శనల కు అమరావతి పేరు పెట్టారు కదా అమరావతిలో పెడితే బాగుంటుంది అని తాను సూచిస్తే, రాష్ట్ర సాంస్కృతిక రాజధానిలో పెట్టడం సముచితం అని మంత్రి దుర్గేష్ సూచించడం జరిగిందన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలు రోడ్‌లో చాలా చెట్లు ఉన్నాయి...చాలా బాగుంది...ఇక్కడ చెట్లు బాగా పెరిగాయి.. ఈ చెట్లు నీ వదిలేసినందుకు గత ముఖ్య మంత్రిని కూడా మెచ్చుకోవాలి అంటూ ఉప సభాపతి ఛలోక్తి విసరడం తో కార్యక్రమంలో నవ్వులు విరబూసాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, దేశంలోనే విజన్ ఉన్న ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌ల ఆలోచనలో ఇక్కడ అమరావతి చిత్ర కళా ప్రదర్శనల్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కళలని ప్రోత్సహిస్తూ కళాకారులకి పూర్వ వైభవం తీసుకుని వొచ్చేందుకు చిత్త శుద్ధి కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనవలసి ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు పురంధేశ్వరి అనివార్య కారణాలు, ఇతర కార్యక్రమాల వలన రాలేక పోయారన్నారు. రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఒక మంచి అధికారి అని పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తు, రాష్ట్ర పర్యటక శాఖ అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. చైర్ పర్సన్ తెజేస్వి అధ్వర్యంలో ఇంత చక్కటి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఏపీ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి మాట్లాడుతూ కూచిపూడి నృత్యం, కర్ణాటక సంగీతం అంటే గుర్తుకు వచ్చేలా .. కళలకి కాణాచికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నీ తీర్చి దిద్దేలా అడుగులు వేయడం జరుగుతోందనీ అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామ కృష్ణలు మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అమరావతి అనే పేరులోనే వైబ్రేషన్ వుందన్నారు. గత ప్రభుత్వం హయంలో కళకి ప్రాధాన్యత ఇవ్వడం అటుంచి, ఇటువంటి కార్యక్రమాలు ఒక్కటి నిర్వహించలేదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైను, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, సాంస్కృతిక శాఖ సంచాలకులు డి మల్లికార్జునరావు, పలువురు కళాకారులు అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చిత్రీకరించిన కర్నూలు జిల్లా, బుద్ధిని చిత్రాన్ని ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శించారు. ఈ చిత్ర పటాన్ని ఉప సభాపతి కె రఘు రామకృష్ణంరాజు రూ.1,01,116లకు కొనుగోలు చేశారు.









# మద్యం బ్రాండ్ ధరలను తగ్గించిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్‌లో మద్యం అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మద్యం విక్రయాలు రూ.30 వేల కోట్ల మార్క్‌ను దాటేసాయి. రాష్ట్రంలో కొత్త మద్యం విధానాలు, బ్రాండెడ్ మద్యం తిరిగి అందుబాటులోకి రావడం, తక్కువ ధరల్లో మద్యం లభ్యత వంటి అంశాలు దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా రూ.99 మద్యం అందుబాటులోకి రావడంతో వినియోగదారులు పెరిగారు.

**మద్యం అమ్మకాల గణాంకాలు**

ఆధికారిక లెక్కల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు సగటున రూ.83 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. 2023-24లో రూ.30 వేల కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగితే, 2024-25లో ఈ సంఖ్య 9.1% పెరిగింది. అయితే, విక్రయల మొత్తం పెరిగినప్పటికీ, ఆదాయం కేవలం 0.34% మాత్రమే పెరిగింది. కొత్తగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.99 క్వార్టర్ మద్యం బ్రాండ్లు విక్రయాల పెరుగుదలకు దోహదపడినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

**జిల్లాల వారీగా మద్యం అమ్మకాలు**


12 జిల్లాల్లో మద్యం అమ్మకాలు తగ్గగా, కొన్ని ప్రధాన నగరాల్లో అమ్మకాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా:

కర్నూలు %-% 13.63% పెరుగుదల
చిత్తూరు %-% 11.71% పెరుగుదల
శ్రీ సత్యసాయి %-% 10.22% పెరుగుదల
అనకాపల్లి %-% 1.77% తగ్గుదల
శ్రీకాకుళం %-% 1.39% తగ్గుదల
పార్వతీపురం మన్యం %-% 1.34% తగ్గుదల
నెల్లూరు %-% 1.32% తగ్గుదల

**మద్యం పాలసీ మార్పులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీలో కొన్ని కీలక మార్పులు చేశారు. ముఖ్యంగా: రూ.99 మద్యం లభ్యత %-% తక్కువ ధరల్లో మద్యం అందుబాటులోకి రావడం వినియోగదారుల సంఖ్యను పెంచింది. బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు %-% త్రీ స్టార్ హోటళ్లు మరియు ఆపైబడిన హోటళ్లకు బార్ లైసెన్స్ ఫీజును రూ.25 లక్షలకు తగ్గించారు. బెల్టు షాపుల నియంత్రణ %-% బెల్టు షాపులు కొనసాగుతున్నాయనే ఆరోపణలపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.

**మద్యం అమ్మకాలతో ఆర్థిక ప్రభావం**



ప్రభుత్వ ఆదాయంలో మద్యం విక్రయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. 2023-24లో మద్యం అమ్మకాల ద్వారా రూ.25,082 కోట్ల ఆదాయం సమకూరింది. కొత్త పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం దరఖాస్తు రుసుముల ద్వారా రూ.1,800 కోట్లు ఆదాయం పొందింది. అయితే, అధిక వినియోగం వల్ల ఆరోగ్య పరంగా, సామాజికంగా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

**ప్రజాస్వామ్య సమీకరణం**

మద్యం విక్రయాలపై సామాజిక కార్యకర్తలు, ప్రతిపక్ష పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధరలో మద్యం అందుబాటులోకి రావడం పేదవర్గాల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ అంశంపై సమీక్షించి, తగిన నియంత్రణ విధించాలని పలువురు విశ్లేషకులు సూచిస్తున్నారు.

**నిర్దిష్ట పరిశీలన**

ప్రభుత్వం తీసుకుంటున్న మద్యం విధానాలు ఆర్థికంగా లాభదాయకమైనా, దీని సామాజిక ప్రభావం ఎలా ఉంటుందనేదానిపై విస్తృత చర్చ అవసరం. మద్యం వినియోగం పెరిగితే ఆరోగ్య సమస్యలు, కుటుంబ వివాదాలు, అల్లర్లు వంటి సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. మద్యం అమ్మకాల్లో పరిమితిని పెట్టేలా చర్యలు తీసుకుంటే సమాజానికి మేలు జరగొచ్చు. ఏపీలో మద్యం విక్రయాలు భారీ స్థాయిలో పెరగడం, ముఖ్యంగా తక్కువ ధరల్లో అందుబాటులోకి రావడం కలవరపాటు కలిగించే అంశం. ప్రభుత్వం ఈ విధానాలను సమీక్షించి, ప్రజాస్వామ్య సమీకరణం ద్వారా సమతుల్యమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక బాధ్యతతో కూడిన మద్యం నియంత్రణ విధానం అమలు చేయడం ఎంతో ముఖ్యం.

# ఫార్మశి విద్యార్థి నాగాంజలి కన్నుమూత

**రాజమహేంద్రవరం ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దీపక్ అనే వంచకుడి చేతిలో మోసపోయిఆత్మహత్య యత్నంకు పాల్పడ్డ ఫార్మశి విద్యార్థి నల్లపు నాగాంజలి శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూసింది. ఈనెల 23న ఆత్మహత్య యత్నానికి పాల్పడిన నాగాంజలి 12 రోజుల పాటు మృత్యువుతో పోరాడి ఓడిపోయింది. ఫార్మశి విద్యార్థి ఆత్మ హత్యయత్నం నగరంలో సంచలం కలిగించింది. పార్టీలకు అతీతంగా నాగాంజలి కుటుంబానికి మద్దతు తెలియజేశారు. నాగాంజలి మృతికి కారకుడైన దీపక్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. నాగాంజలి శుక్రవారం తెల్లవారు జామున 2 గంటల సమయంలో ప్రాణం విడిచినట్లు కిమ్స్(బొల్లినేని) ఆసుపత్రి వైద్య నిపుణులు ప్రకటించారు. నాగాంజలి పోస్టుమార్టం ప్రభుత్వం ఆసుపత్రిలో నిర్వహించారు. పెరికి కుల సంఘం ఉభయ గోదావరి జిల్లాల అధ్యక్షులు వనపర్తి భద్రీనారాయణ, అత్తి సత్యనారాయణ, నాగాంజలి తండ్రి నాగరాజుల సమక్ష్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం ఆమె భౌతిక దేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. నాగాంజలి పార్థివ దేహాన్ని వారి సొంతూరుకు ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, రౌతుగూడెం గ్రామానికి తరలించారు. నాగాంజలి పోస్టు మార్టం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పెద్దఎత్తున పోలీసులు మొహరించారు.

# ఈ నెలలోనే టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

## వాట్సాప్‌లనే ఇంటర్ ఫలితాలు

**అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఈ సంవత్సరం పదో తరగతి మరియు ఇంటర్ పరీక్షలు పూర్తయిన వెంటనే, తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు తమ ఫలితాల కోసం తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. పరీక్షలు ముగిసిన వెంటనే మూల్యాంకనం ప్రారంభం కావడంతో, ఫలితాలు త్వరలో విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది.

**ఏపీలో రికార్డు స్థాయిలో మూల్యాంకనం**

ఏపీలో పదో తరగతి పరీక్షల మూల్యాంకనం ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభమైంది. విద్యాశాఖ ఉద్దేశం 7 రోజుల్లోనే అంటే ఏప్రిల్ 9లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడం. గతంలో ఎన్నడూ లేనివిధంగా వేగవంతమైన చర్యలు తీసుకుంటూ, ఈ నెలాఖరులోగా ఫలితాలు విడుదల చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. ఏదైనా జాప్యం జరిగినా, మే మొదటి వారంలో టెన్త్ ఫలితాలు వెలువడే అవకాశం ఉంది.

**ఫలితాల లింక్‌లు**

ఏపీ టెన్త్ ఫలితాలు: https://www.bse.ap.gov.in
వాట్సాప్ నంబర్: 9552300009
ఇంటర్ ఫలితాల వెబ్‌సైట్: https://bie.ap.gov.in

**వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాల ప్రకటన**

ఈ సంవత్సరం టెక్నాలజీని మరింతగా వినియోగిస్తూ, హాల్‌టికెట్లు పంపినట్టే ఫలితాలు కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా విద్యార్థులకు అందించనున్నారు. 9552300009 నంబర్‌కి రిజిస్టర్ అయిన విద్యార్థులు తమ ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇది విద్యార్థులకు నచ్చిన విధానం కావడంతో, ఎక్కువ మంది దీనిని వినియోగించుకునే అవకాశం ఉంది.

**ఇంటర్ ఫలితాలపై తాజా సమాచారం**

ఏపీ ఇంటర్మీడియట్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ 6 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరైజ్ చేసి విడుదల చేయడానికి 5-6 రోజుల సమయం పడనుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ మూడవ వారంలో లేదా చివరి వారం కల్లా విడుదలయ్యే అవకాశముంది.

**ముఖ్య లింక్‌లు**

ఇంటర్ ఫలితాల కోసం వెబ్‌సైట్: https://bie.ap.gov.in
తెలంగాణ ఇంటర్ ఫలితాలు: https://tgbie.cgg.gov.in
తెలంగాణ టెన్త్ ఫలితాలు: https://bse.telangana.gov.in
ఫలితాల తరువాత అడుగులు

ఫలితాలు వెలువడిన వెంటనే, విద్యార్థులు తమ భవిష్యత్ ప్రణాళికలపై దృష్టి సారించనున్నారు. ఎంట్రన్స్ పరీక్షలు, కోచింగ్‌లు, కొత్త కోర్సుల్లో అడ్మిషన్ల కోసం ప్లానింగ్ మొదలవుతుంది. చాలా మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడికల్, పాలిటెక్నిక్, డిగ్రీ కోర్సుల వైపు దృష్టిపెడతారు. దీంతో పాటు విద్యా సంస్థలు కూడా అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించనున్నాయి.

**తల్లిదండ్రులు - విద్యార్థుల ఉత్కంఠ**

పరీక్షలు పూర్తయినా ఫలితాల విడుదలలో కొంత ఆలస్యం జరిగితే, విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లోనూ ఆందోళన పెరుగుతుంది. ముఖ్యంగా ఇంటర్ ఫలితాల ఆధారంగా ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్లపై ప్రభావం పడుతుంది కాబట్టి, వేగవంతమైన ప్రక్రియ అవసరమవుతుంది.

**తెలంగాణలో కూడా వేగంగా చర్యలు**

తెలంగాణలో పదో తరగతి మరియు ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. అధికారుల ప్రకారం, ఈ నెల చివరివారంలో ఫలితాలను విడుదల చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ విద్యా శాఖ కూడా వాట్సాప్ ద్వారా ఫలితాల ప్రకటనపై పునరాలోచిస్తోంది.

ఫలితాల సమయ అంచనాలు

| రాష్ట్రం | పరీక్ష | మూల్యాంకనం పూర్తి తేదీ | ఫలితాల అంచనా విడుదల తేదీ |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | పదో తరగతి | ఏప్రిల్ 9 | ఏప్రిల్ చివరివారం లేదా మే మొదటి వారం |
| ఆంధ్రప్రదేశ్ | ఇంటర్ | ఏప్రిల్ 6 | ఏప్రిల్ 15-20 మధ్య |
| తెలంగాణ | పదో తరగతి | ఏప్రిల్ 10లోగా | ఏప్రిల్ చివరివారం |
| తెలంగాణ | ఇంటర్ | ఏప్రిల్ 8 | ఏప్రిల్ చివరి వారంలో |

# అమరావతిలో కొత్తగా 17 హోటళ్లు ఏర్పాటు

**అమరావతి ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సహకారంతో అమరావతిలో కొత్తగా 17 హోటళ్లు రానున్నాయి. విదేశాలకు వెళ్లిన తెలుగు వారెందరో వెనక్కి వచ్చి అమరావతిలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నారు. అమరావతిని ఐటీ, పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలి. కొత్త పర్యాటక విధానంలో హోటళ్లకు కరెంటు ఛార్జీల్లో రాయితీ, ఆస్తి పన్ను తగ్గింపు వర్తింపజేయాలి. సమస్యల్లేని చోట్ల రాత్రి 12 గంటల వరకు హోటళ్లు తెరిచే అవకాశమివ్వాలి. హోటళ్లలోని బార్లు అర్ధరాత్రి 2 గంటల వరకు తెరిచేలా అనుమతించాలి అని రాష్ట్ర హోటళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్వీ స్వామి, ప్రతినిధులు మలినేని రాజయ్య, గోకరాజు గంగరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్టార్, ఆపై క్లాసిఫైడ్ హోటళ్లలో బార్ లైసెన్సు ఫీజును రూ.25 లక్షలకు తగ్గిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వానికి రాష్ట్ర హోటళ్ల అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. భారీ ఫీజుల కారణంగా ఇన్నాళ్లూ ఆర్థికంగా నష్టపోతున్న హోటల్ రంగానికి ప్రభుత్వ నిర్ణయం ఊరటనివ్వనుందని విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. బార్ లైసెన్సు ఫీజులు తమిళనాడు, కేరళ, కర్ణాటకలో రూ.10-12 లక్షలు, తెలంగాణలో రూ.40 లక్షల చొప్పున ఉంది. ఇప్పుడు ఏపీలో రూ.25 లక్షలకు తగ్గించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు కృతజ్ఞతలు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో 54 త్రీ స్టార్, ఆపై హోటళ్లు నష్టాల నుంచి బయటపడతాయ ని ప్రతినిధులు వివరించారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 05 ఏప్రిల్ 2025

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తూ దళిత ప్రజాప్రతినిధుల వాకౌట్.



**అయినవిల్లి, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు ప్రయత్నించటాన్ని దళిత ప్రజాప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించారు. మండల పరిషత్ బడ్జెట్ సమావేశం నుండి వారంతా లాకౌట్ చేసి నిరసన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు సూచనలు పాటించకుండా ఎస్సీ ఉపకులాల అధీకృత జనాభా లెక్కలు లేకుండా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ఎస్సీ వర్గీకరణకు పాల్పడటాన్ని దళిత ప్రజాప్రతినిధులుగా వ్యతిరేఖిస్తున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బయ్యాచినబాబు ప్రకటించారు.అనంతరం మండలంలోని దళిత సర్పంచ్ లు ఎంపిటిసిలు లాకౌట్ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా జరిగే ఎస్సీ వర్గీకరణను తాము వ్యతిరేఖిస్తున్నట్లు తెలిపారు.

దళితుల్లో అట్టడుగున ఉన్న వ్యక్తి మొదటిగా ప్రయోజనం పొందగలిగినప్పుడే సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా లభించిన రిజర్వేషన్ల అసలు ప్రయోజనం నెరవేరుతుందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు అమలయ్యే క్రమంలో ఎత్తు పల్లాలు సహజంగా ఏర్పడినవి మాత్రమే కానీ ఏ ఒకరి వెనుక బాటుతనానికి మరొక ఉపకులం కారణం కాదని వివరించారు. బిసిలలో అమలవుతున్న ఎబిసిడి వర్గీకరణ విఫలమయిన కారణంగానే ఎంబిసి ఆందోళన జరుగుతుంది కదా అని ప్రశ్నించారు.ఈ ఆందోళన బిసిలలో వర్గీకరణ ద్వారా అంతరాలు అంతరించిపోలేదని రుజువైందని తెలిపారు.

బిసిలలో విఫలమైన పద్ధతిని ఎస్సీ లలో అమలు పరిస్తే జరిగే ప్రయోజనం ఏ మేరకు ఉంటుందో పరిశీలన చేయాలని అన్నారు. సామాజిక వెనుకబాటుతనం ఆధారిత ఎంపిక విధానం మాత్రమే ఎస్సీ రిజర్వేషన్లలో ఎగుడు దిగుడ్లను సరిచేయగలదు తప్ప వర్గీకరణ పరిష్కారం కాదని తెలిపారు. ఉపకులం ప్రాతిపదికన కాకుండా వ్యక్తి వెనుకబాటు తనం ఆధారంగా రిజర్వేషన్ల పంపిణీ జరగాలని కోరారు.దళితుల్లో అట్టడుగున ఉన్న వ్యక్తి మొదటిగా ప్రయోజనం పొందగలిగినప్పుడే సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా లభించిన రిజర్వేషన్ల అసలు ప్రయోజనం నెరవేరుతుందని వివరించారు.ఉపకులం ఆధార ఎంపిక ప్రక్రియ కారణంగా ఆయా సమూహాలలో ఇప్పటికే అభివృద్ధి చెందిన వారు మాత్రమే గరిష్టంగా మళ్ళీ మళ్ళీ రిజర్వేషన్ ఫలాలు పొందుతారు తప్ప అట్టడుగున ఉన్న వారికి ప్రయోజనం ఉండదని అన్నారు.ఈ కారణంగా ఆయా సమూహాలలో అట్టడుగున ఉన్నవాళ్ళు ఎప్పటికీ రిజర్వేషన్ల ఫలాలు పొందలేరని తెలిపారు .సమన్యాయం,సహజ న్యాయం, సామాజిక న్యాయం, మేమెంతో మాకంత, వంటి పడికట్టు పదాల వల్లెవేతల ద్వారా పౌర సమాజాన్ని మభ్యపెట్టడం తప్ప రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందచేయ జాలవని వివరించారు. వ్యక్తి వెనుకబాటుతనం ఆధారంగా మాత్రమే రిజర్వేషన్లను అమలుచేసే ఎంపిక పద్ధతి ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కాశి వీర వెంకట సత్యనారాయణ,పంబల కుమారి, కుమ్మరి మాధవి,ఎంపిటిసిలు గుర్రాల రమాదేవి రాంబాబు,చల్లా బత్తుల సాయి లక్ష్మి ,పచ్చిమాల సుబ్బారావు,దాసరి సైలజ వీరాస్వామి ,నక్కా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ సమావేశం రసాబాస



**అయినవిల్లి, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మండల పరిషత్ బడ్జెట్ సమావేశం రసాభాసగా సాగింది. మండల పరిషత్ కార్యాలయం విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్ పెదపాలెం గ్రామ సర్పంచ్ శీలం వెంకటేశ్వరరావుకు తెలియకుండా ఎంపీటీసీ రావూరి బుజ్జి కాంట్రాక్టర్ నాగేశ్వరరావు మూడు లక్షల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణాన్ని మూడు కంకర గుట్టలు వేసి నిలుపుదల చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మాగం ఎంపిటిసి నక్క మహేష్ విలస ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీ అయిన మీరు మిగిలిన గ్రామాలకు రెండు, ఐదు లక్షలిచ్చి ఒక్క విలస గ్రామానికి 66 లక్షలు నిధులు తీసుకోవడం ఏమిటని నిలదీశారు. దానికి సమాధానంగా ఆమె విలస గ్రామం అభివృద్ధిలో వెనుకబడి ఉందని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కలుగజేసుకొని మండలంలో అన్ని గ్రామాలకు సమాన ప్రాతినిధ్యం వహించాలని ఈ వ్యత్యాసం సరికాదని ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అనంతరం పోతుకుర్రు, కొండుకుదురు ఎంపీటీసి గుర్రాల రమాదేవి మాట్లాడుతూ గ్రామాలకు ఎంపీపీ గ్రాంట్స్ విషయంలో సమన్యాయం జరగడం లేదని మండిపడ్డారు. తనకు నాలుగు సంవత్సరాలలో ఒక గ్రాంట్ మాత్రమే ఇచ్చారని దీన్ని కొండుకుదురు, పోతుకుర్రు ఏ గ్రామానికి ఇవ్వాలని ప్రశ్నించారు. దీనికి ఎమ్మెల్యే స్పందించిఈ విషయం అప్పుడే ప్రశ్నించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఏ ప్రాంతానికి ఎంత నిధులు పెడుతున్నారని ఒక ఎంపీడిఓ గా మీరు అందరకీ తెలియజేయాలని ఎమ్మెల్యే ఎంపీడీఒను ఆదేశించారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా గ్రామ సమస్యలపై అవగాహన కలిగిఉండాలని, ఇలాంటి సమావేశంలో అధికారులను ప్రశ్నించాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా గ్రామాలకు తగిన న్యాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## వాడపల్లి వెంకన్న కళ్యాణోత్సవాలు

# విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్
- ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

**ఆత్రేయపురం ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

: కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాలకు వేలాదిమంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట ఏర్పాట్లు చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. గురువారం దేవస్థానం కార్యాలయంలో ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు కళ్యాణోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఆర్డీవో పి.శ్రీకర్, డీఎస్పీ సుంకర మురళీమోహన్, వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ ఉత్సవాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు, కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన వాడపల్లి వెంకన్న కళ్యాణం, తీర్థం, రథోత్సవం 11వ తేదీన గౌతమి గోదావరి నదిలో తెప్పోత్సవం, 12వ తేదీన చక్ర స్నానం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరుగుతాయన్నారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు సుమారు లక్ష మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటవంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం, వివిధ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సేవ సంస్థలు సహకారం తీసుకోవాలన్నారు. భక్తుల వాహనాల పార్కింగ్ చేసుకునేందుకు వీలుగా వేలం పద్ధతిలో పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఏపీఎస్ఆర్టీసీ బస్సుల రాకపోకలకు వీలుగా ఏర్పాట్లు చేయాలని, పారిశుద్ధ్యం, వైద్య సేవా శిబిరాల నిర్వహణకు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. వారం రోజులపాటు దోమల నివారణ మందు పిచికారి చేయాలని సూచించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించాలని ప్రత్యామ్నాయంగా పవర్ జనరేటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని సుమారు 10 వేల మంది కూర్చుని తిలకించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నెల 8వ తేదీ మంగళ వారం రథోత్జసవం జరగనున్న నేపథ్యంలో వీధుల్లో విద్యుత్ వైర్లు ఇతర అడ్డంకులను ముందుగానే తొలగించాలన్నారు. రథోత్సవం నిర్వహించిన తర్వాత వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలన్నారు. పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు రథోత్సవ ఏర్పాట్లను పరివేక్షించాలన్నారు. మహా పూర్ణహుతి, చక్రస్నానం కార్యక్రమాలు శనివారం రావడం వల్ల భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని దానికి తగ్గ ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. ఈనెల 11వ తేదీ శుక్రవారం గోదావరి నదిలో తెప్పోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భద్రతా ఏర్పాట్లు నడుమ నిర్వహించాలన్నారు. తాజా పూలు, విద్యుత్ దీపాల అలంకరణ చేసి తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చేవారికి దేవస్థానం వద్ద వసతిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ పాటించాలని, కళ్యాణ వేదిక వద్ద ముందు వరసలో విఐపిలకు సీట్లు కేటాయించాలన్నారు. భారీ కేడింగ్ ఏర్పాటుచేసి స్వామి కళ్యాణానికి వచ్చే భక్తుల రద్దీని నియంత్రించాలన్నారు. భక్తులకు ఆర్వో ప్లాంట్ ద్వారా సమృద్ధిగా త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగినట్టుగా నిత్య అన్న ప్రసాద ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. హారతి కర్పూరపు మొక్కులు తీర్చుకొనే చోట అగ్ని ప్రమాదాలు జరగకు ఫైర్ సేఫ్టీ విభాగాన్ని నియమించాలన్నారు. మెరుగైన వైద్య సేవ నిమిత్తం అందుబాటులో అంబులెన్స్ సౌకర్యాన్ని ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ రావులపాలెం డిపో మేనేజర్ జి.జి.వి.రమణ, తహశీల్దార్లు రాజేశ్వరరావు, ముక్తేశ్వరరావు, ఎంపీడీవోలు రామన్, మహేశ్వరరావు, రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై రాము తదితరులు పాల్గొన్నారు. తొలుత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.










## ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి...

### దళిత యువతకు వాలీబాల్ కిట్లుకు 28,000 వేలు రూపాయలు ఆర్థిక సహాయం..

**గోకరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక సంజీవ్ నగర్ చెందిన దళిత యువతకు ప్రతిరోజు వాలీబాల్ ఆడుతున్నారు. అయితే తమకు వాలీబాల్ ఆడటానికి సరైన సదుపాయాలు లేవని, వాలీబాల్ కిట్లు అందజేయాలని, ఇందుకోసం 28,000 వేలు రూపాయలు ఖర్చు అవుతుందని, దళిత యువత కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన వాలీబాల్ కిట్లుకు 28,000 వేలు రూపాయలు నగదును గురువారం రాత్రి గోకవరం తంటి కొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కులమతా, రాజకీయాలకు అతీతంగా నిరంతరం తన సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. తాను దళితులు, మైనారిటీలకు మొదట ప్రాధాన్యత ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, దాసరి ధర్మరాజు, వరసాల రవి, మందపాటి సతీష్, కేబుల్ రాజు, దళిత యువత తదితరులు పాల్గొన్నారు..

## అక్షయ ఆరాధ్య ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

### రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్



**మలికిపురం ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అక్షయ ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ నల్లి శివకుమార్ అన్నారు.మలికిపురం గ్రామానికి చెందిన పాస్టర్ మేడిది అదృష్ట రావు కుమారుడు చైతన్యకుమార్ మార్తా లు,అక్షయ ఆరాధ్య ఫౌండేషన్ ను స్థాపించి ఇజ్రాయిల్ దేశంలో ఉంటూ జీవనోపాధి కొరకు వెళ్లి ఉద్యోగం చేసుకుంటూ తమకు వచ్చిన సంపాదనలో కొంత మంది సేవకులకు ప్రతినెల పదివేల రూపాయలను క్రమం తప్పకుండా సేవకుల కుటుంబాల పోషణ కొరకు అందిస్తున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఇటువంటి సేవా దృక్పథం కలిగిన చైతన్య కుమార్ దంపతులను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన రోటరీ పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్,నల్లి శివకుమార్ వారిని అభినందించారు.సేవకులకు వారు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో అక్షయ ఆరాధ్య పౌండేషన్ అధ్యక్షులు మేడిది అదృష్ట రావు,దైవ సేవకులు రాపాక ఇశ్రాయేలు,గంటా ప్రభుదాసు,గొల్ల ప్రభుదాస్,లక్ష్మణ్,ప్రభాకర్,పౌలు తదితరులు పాల్గొన్నారు.

## రఘురాం కృష్ణరాజును మర్యాదపూర్వకంగా కలిసిన నీరుకొండ.

**కోరుకొండ ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజును రాజానగరం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్నచౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం రఘురామ కృష్ణంరాజు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించిన అమరావతి చిత్రకళ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. రాజమహేంద్రవరం విమానాశ్రయంలో రఘురామ కృష్ణంరాజును నీరుకొండ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతికశాఖ పర్యాటకశాఖ మాత్యులు కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోమ వీర్రాజు, రాష్ట్ర పర్యాటకశాఖ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యత

**భీమవరం మండలంలో రూ 64 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎంపీ**



భీమవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు కూటమి ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. భీమవరం మండలంలోని గూట్లపాడు గ్రామంలో రూ 38 లక్షలు, కొత్త పూసలమర్రు గ్రామంలో రూ 15 లక్షలు, దొంగపిండి గ్రామంలో రూ 11.70 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను వారు ప్రారంభించారు. గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 6న భీమవరం పాత బస్టాండ్లో శ్రీరామ నవమి వేడుకలు



భీమవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరం పాత బస్టాండ్ ఆవరణలో ఈనెల 6న శ్రీరామ నవమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం వేడుకలకు పూజ కార్యక్రమాలతో పందిర రాట వేశారు. 6నా మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం, 7వ తేదీన అన్న సమారాధన జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బస్ ఓనర్స్, బస్టాండ్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నాటక పోటీలకు మంత్రి దుర్గేష్ కు ఆహ్వానం

**ఈనెల 27న భీమవరం రానున్న పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ .. చైతన్య భారతి నాటక పరిషత్**



భీమవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెల 24 నుంచి 27వ తేదీల్లో భీమవరం లోని డిఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో "చైతన్య భారతి 18వ జాతీయ స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు చైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్ తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను నాటక పరిషత్ సభ్యులు కలిశారు. ఈ నాటక పరిషత్ మహోత్సవానికి రావాలని కోరడంతో ఈనెల 27న వస్తున్నట్లుగా వారు తెలిపారు. 17 ఏళ్లుగా భీమవరంలో చైతన్య భారతి నాటక పరిషత్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి లో నాటక పోటీలను నిర్వహిస్తుందని, పలువురికి చైతన్య పురస్కారాలను అందించి సత్కరిస్తున్నట్లు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో నాటక పరిషత్ సభ్యులు మంతెన రామ్ కుమార్ రాజు, కాట్రెడ్డి సత్యనారాయణ, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పేరిచర్ల లక్ష్మణ వర్మ తదితరులు పాల్గొన్నారు.oo

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భీమవరం విచ్చేయాలని సీఎంను కోరిన మందిర అధ్యక్షులు కంతేటి



భీమవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఈనెలలో భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు కోరారు. అమరావతిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎంను కలిశారు. ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు శ్రీవారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, ఈ బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సముఖంగా మాట్లాడటం జరిగిందని వెంకటరాజు తెలిపారు. తొందరలోనే బ్రహ్మోత్సవాల తేదీలలో భీమవరంకు సిఎం చంద్రబాబు వస్తారని ఆశిస్తున్నామని అన్నారు. మందిర డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఫెస్టివల్ అద్భుతం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

రాజానగరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



రాజమహేంద్రవరంలో నిర్వహించిన "అమరావతి చిత్రకళా వీధి – ఆంధ్రస్ మోస్ట్ వైబ్రంట్ ఆర్ట్ ఫెస్టివల్" కు విశేష స్పందన వచ్చిందని, అద్భుతమైన కళారూపాలు ప్రదర్శింపబడ్డాయని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అన్నారు. శుక్రవారం అమరావతి చిత్రకళా వీధి కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరైన వీసీ చిత్రకళా ప్రదర్శనలను సందర్శించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులు ఎంతో నైపుణ్యంతో గీసిన చిత్రాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రాజమహేంద్రవరం కేంద్రకారాగారం వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించి ఖైదీల సైతం ఎంతో నైపుణ్యంతో చిత్రలేఖనాలను వేయడం విశేషం అన్నారు. చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత మరియు సాంస్కృత శాఖ నిర్వహకులను అభినందించారు. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం నుండి సహకారం అందించిన 120 మంది వాలంటీర్లను అభినందించారు. అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు విశ్వవిద్యాలయం నుండి 38 మంది కళాకారులు, వివిధ ఆర్ట్స్ ను ప్రదర్శించేందుకు 12 మంది కళాకారులు, హస్తకళలను ప్రదర్శించేందుకు ఏడుగురు విశ్వవిద్యాలయం నుండి హాజరయ్యారని విద్యార్థులందరిని అభినందించారు. కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు మంత్రి కందులు దుర్గేష్ వీసీ ప్రసన్న శ్రీ కి జ్ఞాపకం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.ఆర్.వో. ఆనంద్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.పి.వెంకటేశ్వరరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎం.గోపాలకృష్ణ, ఏ.ఎం.శిరీషా, ఎల్.సుజాత, ఎస్.రాజ్యలక్ష్మీ, ఎల్.ముత్యాలనాయుడు, కె.రాజరాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాలోవివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న కోటి రూపాయల అక్రమ మద్యం ధ్వంసం





మచిలీపట్నం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మచిలీపట్నం కృష్ణాజిల్లా పోలీసులు అక్రమ మద్యం 807 కేసుల్లో 15000 సీసాలను ధ్వంసం చేశారు జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పోలీసులకు పట్టుబడ్డ మద్యం సీసాలను , నాటు సారాను పోలీస్ కార్యాలయంలో రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమం కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పర్యవేక్షణలో జరిగింది. కృష్ణజిల్లాలో ధ్వంసం చేసిన మద్యం విలువ దాదాపు కోటి రూపాయలు విలువ ఉంటుందని అంచనా గత కొన్ని ఏళ్లగా పోలీస్ స్టేషన్లో నిల్వ ఉండిపోయాయని దీని ద్వారా క్లీన్ గా తయారవుతాయని ఎస్పి అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ల డిఎస్పీలు సిఏలు ఎక్సైజ్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# మెగా డి.ఎస్.సి -2025 కు ఉచిత ఆన్ లైన్ కోచింగ్.

ఏలూరు, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, బి.సి. సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా డి.ఎస్.సి – 2025 పరీక్షలకు టెట్ లో అర్హత సాధించిన బి. సి, మరియు ఇ.డబ్ల్యూ.ఎస్ (ఇ.బి.సి) అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ డి.ఎస్.సి శిక్షణ కొరకు, ఇంటి వద్దనుంచే ఆన్లైన్ డి.ఎస్.సి కోచింగ్ ను పొందుటకు ఏలూరు జిల్లా కు చెందిన అర్హులైన అభ్యర్థులు వారి యొక్క 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, టిటిసి, బి.ఎడ్, కుల, ఆదాయ నివాస ధృవ పత్రములు, ఆధార్ కార్డ్, 2– పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ మరియు టెట్ లో అర్హత సాదించిన మార్కుల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను అభ్యర్థులు స్వయముగా జిల్లా బి.సి. సంక్షేమం మరియు సాదికారిత అధికారి, కలెక్టరేట్ కాంపౌండ్, ఏలూరు వారి కార్యాలయములో సమర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు కల్పించిన ఈ సదవకాశమును ఏలూరు జిల్లా అభ్యర్థులు ఉపయోగించుకోవాలని బి.సి.స్టడీ సర్కిల్, ఏలూరు సంచాలకులు తెలిపారు. ఇతర వివరములకు ఫోన్: 8686180018 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

# రక్తంతో పవన్ కళ్యాణ్ చిత్రం వేసిన విద్యార్థి

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామానికి చెందిన పండ్రికి వెంకట హరి చరణ్ అనే ఇంటర్మీడియట్ విద్యార్థి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రాన్ని రక్తంతో వేసాడు. రాజమహేంద్రవరం జైల్ రోడ్ లో శుక్రవారం జరిగిన అమరావతి చిత్రకళా వీధి కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ వస్తారని భావించి ఆ యువకుడు ఈ ఫోటోతో వచ్చాడు. అయితే పవన్ కళ్యాణ్ రాకపోవడంతో రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ మంత్రి కందులు దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసలకు అందజేశారు.దానిని పవన్ కళ్యాణ్ కి అందేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ తాను పవన్ కళ్యాణ్ అభిమానిని, ఆయన జన్మదిన సందర్భంగా రక్తదానం చేసినప్పుడు కొంత రక్తంతో ఈ చిత్రాన్ని వేసినట్లు తెలిపారు. ఎప్పటికైనా పవన్ కళ్యాణ్ ని కలవాలనే కోరిక ఉన్నట్లు తెలిపాడు.

# నాగాంజలి మరణం బాధాకరం

**ఆమె ఆఖరి కోరిక ప్రకారం దీపక్ కి కఠిన శిక్ష పడాలి**
**ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి**

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)




నాగాంజలి మరణం అత్యంత బాధాకరమని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. ఆమె మరణవార్త తెలుసుకుని పోస్ట్ మార్టం చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగాంజలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితురాలు సూసైడ్ నోట్ లో ఏం కోరుకుందో దానిపై తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేస్తామన్నారు. దీపక్ కి కఠినాతి కఠిన శిక్ష పడాలని నాగాంజలి కోరుకుందని, అది నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని భరత్ డిమాండ్ చేసారు. దీపక్ లాంటి కీచకులకు తగిన శిక్ష విధించడం ద్వారా ఇలాంటి ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నాగాంజలి కుటుంబాన్ని ఆదుకోడానికి ప్రభుత్వం , కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇవ్వడంతో పాటు ఆసుపత్రి యాజమాన్యం కూడా సాయం అందించాలని భరత్ డిమాండ్ చేసారు. తానేదో రాజకీయం చేస్తున్నట్లు కొందరు పేర్కొనడం తగదని భరత్ పేర్కొన్నారు. ఆరోజు విద్యార్థులు ధర్నా చేస్తున్నప్పుడు తెలుసుకుని వెళ్లానని ఆయన అన్నారు. తానె స్వయంగా ఇంజక్షన్ చేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడిందా , ఎవరైనా ఇంజక్షన్ చేసారా అనే అనుమానాస్పద ఘటన నేపథ్యంలో ఆ అమ్మాయికి తగిన న్యాయం జరిగేవరకు అండగా ఉండాలని భావించామని భరత్ పేర్కొన్నారు. అపుడే విషయం బయటకు వచ్చిందని, లేకుంటే ఆరోజు సాయంత్రమే చక్కబెట్టేసి ఉండేవారని ఆయన అన్నారు. ఎందుకంటే విషయం బయటకు వచ్చాకే దీపక్ పై కఠిన సెక్షన్లు పెట్టారన్నారు. పోలీసు శాఖను మమేకం చేస్తూ, గతంలోతాము దిశ యాప్ తీసుకొచ్చామని భరత్ గుర్తుచేశారు. ఇప్పుడు శక్తి యాప్ తెచ్చి ఉపయోగం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అసలు ఈ ఘటనపై హోం మంత్రి కూడా స్పందించకపోవడం, కనీసం ఒక ట్వీట్ కూడా చేయకపోవడం దారుణమని ఆయన అన్నారు. దీన్నిబట్టి కూటమి ప్రభుత్వం ఆడపిల్లలకు ఇచ్చే గౌరవం ఈమాదిరిగా ఉందో అర్థం అవుతోందని భరత్ అన్నారు. ఆర్థిక సాయం చేస్తున్నట్లు ఎవరివరో చెప్పడం వింతగా ఉందన్నారు. అలా ఇచ్చే సాయం ఎక్కడ నుంచి ఇస్తున్నారో చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ఒకవేళ నిందితుడు నుంచి ఆర్థిక సహాయం బాధితురాలికి ఇస్తున్నారంటే, అంతకంటే దుర్మార్గం ఏమీ ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. బాధితురాలి తల్లిదండ్రులు కూడా ఆలోచించుకోవాలన్నారు.

# ఫార్మసీ విద్యార్థి అంజలి మృతి బాధాకరం

**అంజలి తలిదండ్రులకు అండగా ఉంటాం**
**వ్యక్తిగతంగా మా ట్రస్టు నుంచి రూ.2 లక్షలు అందిస్తాం**



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఫార్మశీ విద్యార్థిని అంజలి మృతి బాధాకరమని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద అంజలి తల్లిదండ్రులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అంజలి సంఘటన తర్వాత తాను ఆసుపత్రికి వెళ్ళి వైద్యులను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని, ఆమె కోలుకోవాలని దేవుడ్ని ప్రార్థించేవాడినని చెప్పారు. తలిదండ్రులకు ఆమె లేని లోటు ఎవరూ తీర్చలేనిదని, వారికి తాను పూర్తిగా అండగా ఉంటానని ఇచ్చారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు వ్యక్తిగతం తమ ట్రస్టు ద్వారా రూ.2 లక్షలు సాయం ప్రకటించారు. ప్రభుత్వం నుంచి రావాలసిన సాయం వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే తాను హోం మంత్రి అనిత దృష్టికి తీసుకు వెళ్లానని, ఆమె విచారం వ్యక్తం చేసి వెంటనే మంత్రి నారా లోకేష్ తో మాట్లాడారని వారు ఈ అంశాన్ని సీఎం చంద్రబాబుకు చెప్పి ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులు చాలా పారదర్శకంగా పని చేస్తున్నారని, అంజలి మృతికి కారణమైన వ్యక్తిని ఇంటారాగేషన్ చేయడానికి కస్టడీకి అడుగు తున్నారని చెప్పారు. ఆసుపత్రిలో సీసీ ఫుటేజీని ఐవీఆర్ ద్వారా తీసుకుని పోలీసులు పరిశీలిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని క్షుణ్ణంగా చూస్తోందని ఆయన చెప్పారు. అంజలి మృతికి కారణమైన వ్యక్తికి శిక్ష పడేలా చేస్తామని ఆయన స్పష్టం చేశారు. అంంజలి రూమ్మేట్స్ ను కూడా ఒక్కొక్కరిని పిలిచి వివరాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. అంజలి సామాజిక వర్గానికి చెందిన జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ, పెరికి కుల కార్పొరేషన్ చైర్మన్ కూడా దగ్గరే ఉండి ఆ కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు.

# ఓఎన్జీసీ నిర్ణయాలపై ఉద్యోగుల అసంతృప్తిని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



:ఓఎన్జీసీ యాజమాన్యం ఉద్యోగుల పట్ల తీసుకుంటున్న ఇటీవలి కొన్ని నిర్ణయాలపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓఎన్జీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా తన దృష్టికి వచ్చిన ఈ సమస్యను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దాగుబాటి పురందేశ్వరి కేంద్ర పెట్రోలియం, సహజవాయు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి దృష్టికి తీసుకెళ్లారు. ఓఎన్జీసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నుంచి వచ్చిన విజ్ఞప్తిని అందజేసిన పురందేశ్వరి, యాజమాన్యం నిర్ణయాలతో ఉద్యోగులపై పడుతున్న ప్రభావాన్ని కేంద్ర మంత్రికి వివరించారు. ఓఎన్జీసీ కేజీ బేసిన్ అసెట్ తానూ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలో ఉందని ఆమె మంత్రికి తెలిపారు. ఈ అంశానికి ప్రాధాన్యతనిచ్చి, ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని మంత్రిని కోరారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక



## తెలుగమ్మాయికి అత్యుత్తమ అవార్డు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స్న అర్థాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది. కేంద్ర మంత్రులు మన్‌సుఖ్ మాండవియా, రక్షా ఖడ్సే చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.



ఎయిర్ ట్యాక్సీ ను రూపొందించిన అభిరామ్ కు సీఎం చంద్రబాబు అభినందన

**గుంటూరు, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్ర ప్రదేశ్ లోని నగరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేలా ఎయిర్ ట్యాక్సీ రూపొందించిన గుంటూరుకు చెందిన మ్యాగ్నమ్ వింగ్స్ సంస్థ సీఈఓ చావా అభిరామ్ ను ఏపీ సీఎం నారా చంద్రబాబు అభినందించారు. అభిరామ్ రూపొందించిన ట్యాక్సీ వివరాలు, ఫీచర్స్, ఖర్చు వంటివి సీఎంకు ఆయన వివరించారు. ప్రస్తుతం 2 సీట్ల సామర్థ్యంతో ఈ ఎయిర్ ట్యాక్సి రూపొందించానని అభిరామ్ చెప్పారు. ఈ ప్రాజెక్టుపై సివిల్ ఏవియేషన్ అనుమతుల విషయంలో కేంద్రంతో మాట్లాడతామని సీఎం చంద్రబాబు నాయుడు ఆయనకు హామీ ఇచ్చారు.

## తిరుమల - పళని మధ్య ఆర్టీసీ సేవలు ప్రారంభం

**తిరుపతి - పళని మధ్య కొత్త బస్సు సర్వీసులు భక్తులకు అందుబాటులోకి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ) భక్తులకు మరో శుభవార్త అందించింది. తిరుపతి %-% పళని మధ్య ప్రత్యక్ష బస్సు సర్వీసులను ప్రారంభించింది. ఇది తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు, అలాగే పళని సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించే భక్తులకు చాలా వర్తించనుంది.

**భక్తుల కోరిక మేరకు ఆర్టీసీ సదుపాయం**

తిరుపతి %-% పళని మధ్య నేరుగా బస్సు అందించాలని భక్తులు పలుమార్లు కోరారు. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తమిళనాడులోని పళని సందర్శించినప్పుడు, భక్తులు తమ ఇబ్బందులను వివరించారు. పళని నుంచి తిరుపతికి నేరుగా బస్సు సదుపాయం లేకపోవడం వల్ల మూడు మార్గాల మార్పులు చేసుకోవాల్సి వస్తోందని భక్తులు తెలిపారు. దీనిని పరిగణనలోకి తీసుకుని, పవన్ కల్యాణ్ తక్షణమే ఈ సమస్యపై స్పందించారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదంతో సేవల ప్రారంభం**

్క్తుల కోరికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన పవన్, ఆర్టీసీ అధికారులతో చర్చించి, వెంటనే తిరుపతి %-% పళని మధ్య బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశాలు ఇచ్చారు. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత, రెండు లగ్జరీ బస్సులు ఈ మార్గంలో నడపాలని నిర్ణయించారు.

**ప్రయాణ వివరాలు %-% సమయాలు, మార్గం, దూరం**

తిరుపతి %-% పళని మధ్య దూరం 505 కిలోమీటర్లు. ఈ ప్రయాణానికి సుమారు 11 గంటలు పట్టనుంది. రాత్రి 8 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరే బస్సు, చిత్తూరు, క్రిష్ణగిరి, ధర్మపురి మీదుగా మరుసటి రోజు ఉదయం 7 గంటలకు పళని చేరుకుంటుంది. అదే విధంగా, పళని నుంచి రాత్రి 8 గంటలకు బయలుదేరే బస్సు తిరుపతికి మరుసటి రోజు ఉదయం 7 గంటలకు చేరుకుంటుంది. ఈ బస్సు సర్వీసులో ప్రయాణించేందుకు పెద్దలకు రూ. 680, పిల్లలకు రూ. 380గా టికెట్ ధరలు నిర్ణయించారు. భక్తులకు నేరుగా ప్రయాణించే అవకాశం లభించడంతో పాటు, సమయం మరియు ఖర్చులను తగ్గించుకోవచ్చు. భక్తులు మూడు మార్గాల మార్పులు లేకుండా నేరుగా పళని చేరుకోవచ్చు. సమయాన్ని ఆదా చేసుకోవచ్చు, ప్రయాణం మరింత సౌకర్యంగా ఉంటుంది. రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలను మరింత బలపరిచే అవకాశం. భక్తుల పెరుగుదలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని బస్సులను ప్రవేశపెట్టే అవకాశం. పవన్ కల్యాణ్ స్పందన తిరుపతి %-% పళని మధ్య నేరుగా బస్సు సదుపాయం కల్పించడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. "ఇది భక్తుల కోరిక మేరకు తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. భక్తులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మారనుంది. కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి, మురుగన్ భక్తులకు ఇది గొప్ప అవకాశం." అని ఆయన తెలిపారు.

# మంగళగిరిని లోకేష్ శాశ్వతంగా ఏలాలి

**-లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం**
**-మంత్రి లోకేష్ చేతుల మీదుగా పట్టాలు పొందిన లబ్ధిదారుల హర్షాతిరేకాలు**

**మంగళగిరి, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మంగళగిరి నియోజకవర్గాన్ని మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా ఏలాలని ఆయన చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు ఆకాంక్షించారు. కొండ, చెరువు, కాలువ పోరంబోకు, రైల్వే, ఎండోమెంట్ భూముల్లో దశాబ్దాలుగా నివాసముంటున్న నిరుపేద కుటుంబాలకు మంత్రి నారా లోకేష్ 'మన ఇల్లు-మన లోకేష్.. పేదలకు పట్టాభిషేకం' పేరుతో శాశ్వత ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టారు. మొదటి విడతలో 3వేల మందికి శాశ్వత ఇళ్ల పట్టాలను అందజేస్తున్నారు. గురువారం ఉదయం ఉండవల్లి అమరారెడ్డి నగర్ లోని రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మి ఇంటికి స్వయంగా వెళ్లిన మంత్రి లోకేష్.. బట్టలు పెట్టి మొదటి శాశ్వత ఇంటి పట్టా అందజేశారు. శుక్రవారం నాడు యర్రబాలెం గ్రామానికి చెందిన 248 మంది లబ్ధిదారులకు శాశ్వత ఇళ్ల పట్టాలను మంత్రి లోకేష్ అందజేశారు. దీంతో స్వయంగా మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇళ్ల పట్టాలను అందుకున్న లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెం గ్రామంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన కుంభా తిరుమల, గోపీ దంపతులు మంత్రి లోకేష్ చేతుల మీదుగా శాశ్వత ఇంటి పట్టా అందుకున్నారు. తిరుమల అనే మహిళ స్పందిస్తూ.. "నా భర్త పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నాడు. గత పదేళ్లుగా ఇద్దరు పిల్లలతో కలిసి యర్రబాలెం ట్యాంక్ వద్ద పూరిపాకలో నివాసం ఉంటున్నాం. వైసీపీ ప్రభుత్వంలో ఇళ్లను తొలగిస్తుండటంతో లోకేష్ ని కలిసి మా ఆవేదన వ్యక్తం చేశాం. లోకేష్ మమ్మల్ని ఓదార్చి తమ ప్రభుత్వంలో శాశ్వత పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే ఇంటి పట్టా అందించారు. మాకు ఎంతో ఆనందంగా ఉంది. లోకేష్ పేరు చెప్పుకుని సంతోషంగా బతుకుతాం" అని చెప్పారు. తమకు శాశ్వత ఇంటి పట్టా అందించిన మంత్రి నారా లోకేష్ శాశ్వతంగా మంగళగిరిని ఏలాలని యర్రబాలెం గ్రామానికి చెందిన 70 ఏళ్ల కాజ్జా భారతి అనే వృద్ధురాలు ఆకాంక్షించారు. ఎస్టీ సామాజికవర్గానికి చెందిన తాము కుమార్తెతో కలిసి యర్రబాలెం ఆంజనేయస్వామి గుడి వద్ద పూరిపాక ఏర్పాటుచేసుకుని 17 ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. నా కుమార్తెకు ఇద్దరు సంతానం. భర్త లేడు. ప్రభుత్వం నాకు పెన్షన్ అందిస్తోంది. పూరిల్లు కావడంతో వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మంత్రి నారా లోకేష్ గారు ఇప్పుడు శాశ్వత పట్టా మంజూరుచేయడంతో నూతన ఇల్లు నిర్మించుకుంటామని సంతోషంగా చెప్పారు. పట్టా అందించి అండగా నిలిచిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.





# ఎమ్మెల్సీ నాగబాబు సుడిగాలి పర్యటన

## కార్యక్రమాలకు వర్మ దూరం



**కాకినాడ రూరల్, ఏప్రిల్ 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని గొల్లప్రోలు, పిఠాపురంలలో శుక్రవారం మెగా బ్రదర్, ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్ర బాబు పర్యటించారు. ఎమ్మెల్సీ, పిడుగు హరిప్రసాద్, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లతో కలసి తాను బస చేసిన గోకులం హెూటల్ నుంచి ఆయన పర్యటన ప్రారంభించారు. గొల్లప్రోలు లో నూతన పిహెచ్సి ప్రారంభోత్సవం చేసి అక్కడ నుండి గొల్లప్రోలులో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం, హెడ్ వాటర్ వర్క్స్ ను ప్రారంభించారు.అనంతరంఅన్నా క్యాంటీన్ కు ప్రారంభోత్సవంము చేసి అక్కడున్న టిడిపి నాయకులతో కలిసి ప్రజలకు భోజనం వడ్డించారు. అక్కడ నుంచి పిఠాపురం చేరుకున్నారు.పిఠాపురంలో ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ ను, జెజిఆర్ హాస్పిటల్ అధినేత జోగా వీర వెంకటరమణ నిర్మించిన పాదగయ జంక్షన్ బస్సు షెల్టర్ ప్రారంభోత్సవం చేశారు. అయితే టిడిపి పిఠాపురం ఇంచార్జ్ వర్మ ఈ కార్యక్రమానికి పూర్తిగా దూరంగా ఉన్నారు. ఆయనకు ఆహ్వానం అందలేదని సమాచారం .ఆయన అనుచరులు కొద్దిమంది మాత్రమే అన్న క్యాంటీన్ దగ్గరికి విచ్చేశారు. అక్కడ వారు వర్మ జిందాబాద్ అంటూ నినాదాలు కూడా ఇచ్చారు. నాగబాబు మీడియాతో మాట్లాడలేదు కానీ పిఠాపురం ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు మాట్లాడారు అభివృద్ధి పనులను ఎమ్మెల్సీ గా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా కొణిదల నాగబాబు ప్రారంభించారని తెలిపారు. ఒక నూతన ఒరవడితో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో నిలబెడతారని, ప్రతి నెల పిఠాపురంలో నాగేంద్రబాబు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షామ్మోహన్ జనసేన నాయకులు, వీర మహిళలు ,జన సైనికులు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ట్రంప్ సుంకాల దెబ్బ... కుప్పకూలిన అమెరికా స్టాక్ మార్కెట్

**ట్రంప్ సుంకాల ప్రకటన - వెంటాడుతున్న ఆర్థిక మాంద్యం భయాలు**

**డౌజోన్స్ కు1500 పాయింట్ల నష్టం - యాపిల్ షేర్లలో 9 శాతం పతనం.**

**బిట్ కాయిన్ 5 శాతం క్షీణత**

అనుకున్నదే జరిగింది... అమెరికా స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తూ చేసిన ప్రకటన స్టాక్ మార్కెట్ సూచీలను కుదిపేసింది. భారీ నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభం కాగా... ట్రంప్ చర్యల కారణంగా ఆర్థిక మాంద్యం భయాలు తీవ్రంగా ఉండటంతో పెట్టుబడిదారులు అమ్మకాలకు దిగారు. వివిధ దేశాలపై ట్రంప్ సుంకాలను విధించడంతో వాణిజ్య యుద్ధం మొదలవుతుందనే భయంతో పాటు ఆర్థిక మాంద్యం వస్తుందనే ఆందోళనలు కూడా ఎక్కువయ్యాయి. ఇది మార్కెట్ సెంటిమెంట్ ను దెబ్బతీసింది. ఉదయం ట్రేడింగ్ ఆరంభంలో డౌజోన్స్ సూచిక 1500 పాయింట్లకు పైగా నష్టపోయి 40,665 వద్ద ట్రేడ్ అవుతోంది. నాస్డాక్ దాదాపు 5 శాతం క్షీణించగా, ఎస్ అండ్ పి 500 సూచిక 4 శాతం వరకు పతనమైంది. వాల్ స్ట్రీట్ కు వెన్నెముకగా ఉన్న ప్రధాన కంపెనీల షేర్లలో అమ్మకాలు భారీగా పెరిగాయి. నైకీ షేర్లు 12 శాతం పతనమయ్యాయి. యాపిల్ షేర్లు కూడా 9 శాతం నష్టపోయాయి. ఐఫోన్ తయారీకి ప్రధాన సరఫరాదారుగా ఉన్న చైనాపై అమెరికా భారీ సుంకాలు విధించడంతో సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతుందనే భయంతో యాపిల్ షేర్లు భారీగా పతనమయ్యాయి. 2020 తరువాత యాపిల్ స్టాక్ ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటిసారి. చిప్ తయారీ కంపెనీ ఎన్విడియా సైతం ఇదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ కంపెనీ చిప్ ల తయారీ కోసం ప్రధానంగా తైవాన్ పై ఆధారపడటంతో షేర్లు పతనమవుతున్నాయి. మెటా, టెస్లా, అమెజాన్ వంటి ఇతర ప్రధాన కంపెనీల షేర్లలోనూ అమ్మకాలు వెల్లువెత్తుతున్నాయి. ట్రంప్ సుంకాల ప్రభావం క్రిప్టోకరెన్సీ మార్కెట్ పై కూడా పడింది. బిట్ కాయిన్ 5 శాతం పతనమై 81,843 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా, ఎథీరియం 7 శాతం, సోలానా 13 శాతం మేర నష్టపోయాయి.



# లఖ్‌నవూకు అది చాలా ఇబ్బందికర అంశం..

## పంత్ ఫామ్‌పై మాజీ స్పిన్నర్ ఆందోళన

**ఈ ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన ఆ జట్టు అభిమానులను నిరాశపరుస్తోంది. ఇప్పటి వరకూ ఆడిన మూడు మ్యాచ్‌ల్లో ఒకటి మాత్రమే గెలిచింది. ఇక ఆ జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ ఆటతీరు గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. ఐపీఎల్ మెగా వేలంలో రికార్డు (రూ.27 కోట్లు) మొత్తానికి అతడిని దక్కించుకుని కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది యాజమాన్యం. అయితే ఆడిన మూడు మ్యాచ్‌ల్లో పూర్తిగా విఫలమయ్యాడు.**



ఈ సీజన్‌లో పంత్ మూడు మ్యాచ్‌ల్లో చేసిన మొత్తం పరుగులు 17 మాత్రమే. తొలి మ్యాచ్‌లో డకౌట్ కాగా.. మిగతా రెండు మ్యాచ్‌ల్లో చేసిన పరుగులు 15, 2. ఈ విషయమే తనకు ఆందోళన కలిగిస్తోందని మాజీ స్పిన్నర్ హర్భజన్‌సింగ్ పేర్కొన్నాడు. పంత్ వరుసగా విఫలమవుతుండటంపై విమర్శలు గుప్పించాడు. ఆ జట్టు ప్లేఆఫ్స్‌నకు చేరుకోవాలంటే యాజమాన్యం ఈ విషయంలో వీలైనంత త్వరగా ఏదో ఒకటి చేయాలని సూచించాడు.

"పంత్ ఇప్పటి వరకూ చేసిందేమీ లేదు. బ్యాట్‌తో పెద్దగా రాణించలేకపోయాడు. అతడి పేలవ ఫామ్‌ను అధిగమించేందుకు జట్టు యాజమాన్యం సహాయం చేయాలి. ఈ అంశం జట్టుకు పెద్ద ఇబ్బందిగా మారింది" అని హర్భజన్ పేర్కొన్నాడు. ఈ సీజన్‌లో లఖ్‌నవూ ఆడిన తొలి మ్యాచ్‌లో దిల్లీపై ఓడిపోగా.. రెండో మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై గెలిచింది. ఇక పంజాబ్ కింగ్స్‌పై 8 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిపోయింది. నేడు ముంబయి ఇండియన్స్‌తో పోరుకు సిద్ధమైంది. మరి ఈ మ్యాచ్‌లోనైనా పంత్ ఆటతీరు మెరుగుపడుతుందా.. చూడాలి!. మరోవైపు లఖ్‌నవూ తరపున పూరన్ ఒక్కడే స్థిరంగా ఆడుతున్నాడు. మిచెల్ మార్ష్, డేవిడ్ మిల్లర్ కూడా రాణిస్తే ఈ జట్టుకు తిరుగుండదు. ఫామ్‌లో ఉన్న శార్దూల్ ఠాకూర్, రవి బిష్ణోయ్ విజృంభిస్తే ఎల్ఎస్‌జీ గెలుపుబాట పట్టే అవకాశం ఉంది.

# బౌలింగ్ బాగానే ఉంది..

# ఫీల్డింగే కొంపముంచింది:

## జట్టుపై కమిన్స్ వ్యాఖ్యలు

**ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు వరుసగా మూడో ఓటమి ఎదురైంది. ఈడెన్స్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 80 పరుగుల తేడాతో ఎస్ఆర్‌హెచ్ చిత్తైంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ తమ ఫీల్డింగ్‌లో వైఫల్యమే కొంపముంచిందని వ్యాఖ్యానించాడు. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఫర్వాలేదు కానీ.. మైదానంలో ఇంకాస్త చురుగ్గా ఉండాల్సిన అవసరం ఉందన్నాడు.**



"మాకు కలిసిరాలేదు. పిచ్ కూడా చాలా బాగుంది. విజయం సాధించాల్సిన మ్యాచ్. కానీ, ఫీల్డింగ్‌లో క్యాచ్‌లు వదిలేయడం మమ్మల్ని ఇబ్బందుల్లోకి నెట్టింది. మనం వాస్తవికంగా ఉండాలి. వరుసగా మూడు మ్యాచుల్లో ఓడిపోవడం నిరాశకు గురిచేసింది. అత్యుత్తమ ఆప్షన్లతో పుంజుకోవాల్సిన అవసరం ఉంది. ఆట మొదలైనప్పుడు మా బ్యాటర్లు అద్భుతంగా ఆడుతున్నారు. ఒక్కసారిగా వెనకబడిపోతున్నాం. ఇందుకోసం భిన్నమైన ఎంపికలను ఎంచుకోవాల్సిన అవసరం ఉంది. అయితే, ప్రధానంగా ఫీల్డింగ్‌పై దృష్టిపెడతాం. బౌలింగ్ మరీ దారుణంగా ఏమీ లేదు. కొన్ని క్యాచ్‌లు పట్టి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేది. ఆడమ్ జంపాను ఆడించకపోవడానికి కారణముంది. మేం కేవలం మూడు ఓవర్లనే స్పిన్ వేయించాలని భావించాం. అన్సారీ అద్భుతంగా వేశాడు. బంతిపై సరిగ్గా గ్రిప్ దొరకడం లేదు. అందుకే జంపాను పక్కనపెట్టాం. ఈ ఓటములపై మరీ డీలాపడాల్సిన అవసరం లేదు. తప్పకుండా మున్ముందు మ్యాచుల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం. మా బలం ఏంటో మాకు తెలుసు" అని కమిన్స్ వ్యాఖ్యానించాడు.

# అత్యంత ఖరీదైన ఆటగాడు...

## దానర్థం అది కాదు: వెంకటేశ్ అయ్యర్

**ఐపీఎల్ 2025 సీజన్‌లో అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో మూడో క్రికెటర్ వెంకటేశ్ అయ్యర్. కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తోన్న వెంకటేశ్ తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 29 బంతుల్లోనే 60 పరుగులు చేశాడు. అయితే, తొలి రెండు మ్యాచుల్లో 9 పరుగులు మాత్రమే చేశాడు. ఐపీఎల్ వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్ రూ.23.75 కోట్లకు దక్కించుకుంది. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ.. అత్యధిక పెయిడ్ క్రికెటర్ అయినంత మాత్రాన ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు చేయాలనేమీ లేదని వ్యాఖ్యానించాడు.**



"ఒక్కసారి ఐపీఎల్ మ్యాచులు ప్రారంభమైతే.. ప్లేయర్ అమ్ముడైంది రూ.20 లక్షలకా? రూ.20 కోట్లకా?అనేది అవసరం లేదు. ఇక్కడ డబ్బు మన ఆటను నిర్దేశించదు. మా జట్టులో రఘువంశీ యువ క్రికెటర్.. అద్భుతంగా ఆడాడు. ఇక్కడే హై పేమెంట్, అంచనాలపై ప్రశ్నలు వస్తాయి. అయితే, నేను జట్టు విజయంలో ఎప్పుడూ భాగస్వామ్యం అయ్యేందుకు ప్రయత్నించే క్రికెటర్‌ను. కొన్ని బంతులే ఉన్నప్పుడు దూకుడుగా ఆడేందుకు ప్రయత్నిస్తా. అప్పుడు పరుగులు చేయలేకపోయినా.. వేగంగా ఆడే ప్రయత్నం మాత్రం ముఖ్యం. నా జట్టు కోసం ఏదైనా చేస్తా. ఇక్కడ నేను అత్యధిక మొత్తం అందుకొనే క్రికెటర్‌నైనా ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు చేయాలని దానర్థం కాదు. ఐపీఎల్ మ్యాచ్ అంటేనే ఒత్తిడి ఉంటుంది. జట్టు విజయం కోసం ఏం చేశామనేదే కీలకం. అందులో నేనెప్పుడూ వెనకడుగు వేయను" అని వెంకటేశ్ తెలిపాడు.

### బౌలింగ్ ఎవరని చూడను..

సన్‌రైజర్స్‌తో మ్యాచ్‌లో చివరి 12 బంతుల్లో వెంకటేశ్ అయ్యర్ రెండు బంతులు, రెండు సిక్స్‌లు బాదాడు. ఇన్నింగ్స్ 19వ ఓవర్‌ను పాట్ కమిన్స్ వేయగా.. 20 పరుగులు రాబట్టాడు. దీనిపై అయ్యర్ స్పందిస్తూ.. "అక్కడ ఎవరు బౌలింగ్ చేస్తారనేది పట్టించుకోను. ఎలా బౌలింగ్ చేస్తాడనే దానిపై దృష్టిపెడతా. ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్‌ను చూసి హిట్టింగ్ చేయడానికి ప్రయత్నిస్తా" అని వ్యాఖ్యానించాడు.

# భావోద్వేగానికి లోనయ్యా



కోహ్లి, సిరాజ్

బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్‌లో భావోద్వేగానికి గురైనట్లు గుజరాత్ టైటాన్స్ బౌలర్ మహ్మద్ సిరాజ్ తెలిపాడు. సుదీర్ఘ కాలం బెంగళూరుకు ఆడిన సిరాజ్ బుధవారం ఆ జట్టుకు ప్రత్యర్థిగా బరిలో దిగాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో ప్రత్యేక అనుబంధం కలిగిన సిరాజ్.. అతనికి మొదటి బంతి వేసే ముందు భావోద్వేగానికి లోనయ్యాడు. ఇన్నింగ్స్‌లో సిరాజ్ తొలి ఓవర్ వేయగా.. మొదటి బంతికి సాల్ట్ సింగిల్ తీశాడు. దీంతో కోహ్లి స్ట్రైకింగ్‌కు వచ్చాడు. రెండో బంతి వేసేందుకు క్రీజు వరకు వచ్చిన సిరాజ్.. ఆఖరి క్షణంలో బంతి వేయకుండానే వెనుదిరిగాడు. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కోహ్లి, సిరాజ్ అనుబంధాన్ని ప్రస్తావిస్తూ అభిమానులు ఈ దృశ్యాల్ని పోస్ట్ చేస్తున్నారు. "బెంగళూరు తరపున ఇక్కడ ఏడేళ్లు ఆడాను. ఇది భావోద్వేగంతో కూడుకున్న అనుబంధం. కొంత భావోద్వేగం.. మరికొంత ఒత్తిడి అనిపించింది. కాని నా చేతిలోకి బంతి వచ్చిన క్షణం నుంచి ఆటపైనే దృష్టిసారించి పూర్తిస్థాయిలో ఆడా" అని సిరాజ్ తెలిపాడు.

# చదువు - మ్యూజిక్ కెరీర్‌ను వదిలి..

# 'ధోనీ' నీడలో స్టార్ క్రికెటర్‌గా ఎదిగి!

**యువ క్రికెటర్లను ప్రోత్సహించడంలో ఎంఎస్ ధోనీ ఎప్పుడూ ముందుంటాడు. టీమ్‌ఇండియాకు ఆడే సమయంలోనూ ఛాన్స్‌లు ఇచ్చిన 'కెప్టెన్' కూల్.. ఇప్పుడు ఐపీఎల్‌లోనూ కుర్రాళ్లకు బాసటగా నిలుస్తున్నాడు. ఈ జాబితాలో మతీశా పతిరన ముందు వరుసలో ఉంటాడు. శ్రీలంకకు చెందిన ఈ యువ పేసర్‌ను స్టార్‌గా మార్చింది ధోనీనే. అందుకే అతడు ధోనిని 'క్రికెట్ ఫాదర్'గా పిలుస్తాడు. మరి పతిరన క్రికెట్ కెరీర్‌ను ఎంచుకోవడం వెనుక ఆసక్తికర స్టోరీనే ఉంది.**



### మ్యూజిషియన్ల ఫ్యామిలీ..

మతీశా పతిరన సర్టిఫైడ్ పియానిస్ట్.. సింగర్.. కాండీలో అతడిది సంగీత కుటుంబం. పతిరన తల్లిదండ్రులు అనురా, షైలికా పాటలు పాడతారు. తొలినాళ్లలో పతిరన చాలా సంగీత వాయిద్యాలను ప్రయత్నించాడు. అతడు బాగా చదువుకుని పైలట్ కావాలనేది మతీశా తల్లి ఆకాంక్ష. ప్రపంచమంతా విహరించాలని కోరుకునేవారు. ఇప్పుడూ ప్రపంచాన్ని చుట్టేస్తున్నప్పటికీ పైలట్‌గా కాకుండా క్రికెటర్‌గా అందరికీ సుపరిచితుడయ్యాడు. సంగీతం, చదువుపైనే పతిరన దృష్టి పెట్టాలని అతడి కుటుంబ భావించేది. కుటుంబంలో అతడే చిన్నోడు. ఇద్దరు సోదరీమణులు పతిరనను ఉద్దేశించి 'ప్రయోగశాలలో కుందేలులాంటోడు' అని పేర్కొన్నారు. పతరన చెడ్డ పిల్లాడు కాదని.. అలాగని బుద్ధిమంతుడేమీ కాదని ఆటపట్టించడం విశేషం.

### తొలుత బేస్‌బాల్ ప్లేయర్‌గా..

చదువు, మ్యూజిక్‌ను కాదని పతిరన ఆటల వైపు వచ్చాడు. అయితే, మొదట క్రికెట్ కాకుండా బేస్‌బాల్‌తో కెరీర్‌ను ప్రారంభించాడు. ఏడో గ్రేడ్ వరకూ క్రికెట్ గురించి తెలియదట. ఆ తర్వాత ఓ సందర్భంలో అతడిలో సహజమైన యాక్షన్‌ను చూసి సీనియర్లు ఆడమని సూచించారు. అయితే, చదువును కొనసాగిస్తేనే ఆడేందుకు అంగీకరిస్తామని చెప్పామని.. అతడు మాత్రం అసలు పుస్తకాలే పట్టుకోలేదని తల్లి షైలికా వ్యాఖ్యానించారు.

### ఆ విషయంలో తండ్రిగా భావిస్తా..

తొలినాళ్లలో పతిరనను కొలంబోలోని ట్రినిటీ కళాశాలలో చేరాలని చమిందావాస్ సూచించాడు. శ్రీలంకలో ఇది అత్యంత ఖరీదైన ప్రైవేటు కళాశాల. ఇక్కడి నుంచి చాలామంది క్రీడాకారులు వచ్చారు. ప్రాథమిక స్థాయిలో టర్ఫ్ వికెట్‌పై ఆరు వికెట్ల ప్రదర్శన వీడియో వైరల్‌గా మారింది. అండర్ -19 జట్టులోకి వచ్చాడు. అక్కడ పెద్దగా ఆకట్టుకోలేకపోయినా.. అందరి దృష్టిని ఆకర్షించాడు. సీఎస్కే వీడియో అనలిస్ట్ లక్ష్మి నారాయణన్ దానిని గమనించి మేనేజ్‌మెంట్‌కు తెలియజేశాడు. అబుదాబి టీ10 టోర్నీలో పతిరన విజృంభించడంతో నెట్స్‌లో ప్రాక్టీస్ కోసం సీఎస్కే అతడిని ఎంపిక చేసింది. 'ధోనీ అప్పటి వరకు పతిరనను చూడలేదు. నెట్స్‌లోనే మొదటిసారి కలిశాడు. అతడిలో అద్భుతమైన సామర్థ్యం ఉందని గుర్తించాడు' అని సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ తెలిపారు. అప్పటికే మతీశ్ తీక్షణ చెన్నై జట్టులో సభ్యుడు. అతడి నుంచి మరిన్ని వీడియోలు తెప్పించారు. భారత వీసా కోసం పతిరన పేరెంట్స్‌కు సమాచారం ఇచ్చారు. ఐపీఎల్ 2022 సీజన్‌లో న్యూజిలాండ్ పేసర్ ఆడమ్ మిల్నే స్థానంలో పతిరనను తీసుకుంటున్నట్లు సీఎస్కే ప్రకటించింది. అప్పట్నుంచి ధోనీ మార్గదర్శకంలో పతిరన స్టార్‌గా ఎదిగాడు. "ధోనీని నేను తండ్రిలా భావిస్తా. నా క్రికెట్ కెరీర్ ఇలా మారడానికి అతడి ప్రోత్సాహమే కారణం. ఇంటి దగ్గర నా తండ్రి ఎలా నన్ను జాగ్రత్తగా చూసుకుంటారో.. అలా క్రికెట్‌లో ధోనీ మద్దతు ఇచ్చారు" అని మతీశా తెలిపాడు. ఇదే విషయాన్ని పతిరన తల్లిదండ్రులు కూడా చెప్పడం విశేషం.

### రూ. 13 కోట్లకు రిటైన్

మతీశా పతిరన 2024 సీజన్‌లో కేవలం ఆరు మ్యాచులే ఆడాడు. గాయం కారణంగా మిగతా మ్యాచులకు దూరమయ్యాడు. అయినా సరే అతడిపై నమ్మకం ఉంచిన సీఎస్కే రూ.13 కోట్లతో రిటైన్ చేసుకుంది. 2023 సీజన్‌లో చెన్నై విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ ఎడిషన్‌లో 12 మ్యాచుల్లో 19 వికెట్లు పడగొట్టాడు. డెత్ బౌలర్‌గా పరుగులను నియంత్రించడం.. వికెట్లు తీయడం ఈ 'యువ మలింగ' స్పెషాలిటీ!

తెలుగురాష్ట్రం దినపత్రిక

# డొక్కా సీతమ్మ' జీవిత కథపై సినిమా




ఆంధ్రుల అన్నపూర్ణ జీవిత కథ వెండితెరపై ప్రముఖ దాత డొక్కా సీతమ్మ జీవిత గాథ త్వరలో వెండితెరపై ఆవిష్కృతం కానుంది. టీవీ రవినారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ బయోపిక్‌లో ప్రముఖ సీనియర్ నటి ఆమని, డొక్కా సీతమ్మగా నటిస్తున్నారు. సేవా భావంతో జీవితాన్ని అర్పించిన ఆమె కథను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ సినిమా రూపొందుతోంది. చిత్ర దర్శకుడు ఈ సినిమా ద్వారా వచ్చే ఆదాయాన్ని డొక్కా సీతమ్మ పేరుతో ఉన్న పథకానికి విరాళంగా అందజేస్తామని ప్రకటించారు. డొక్కా సీతమ్మగా ఆమని ఫస్ట్ లుక్ ఇటీవల విడుదలై నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఈ బయోపిక్ ప్రేక్షకులకు గొప్ప స్ఫూర్తినిచ్చేలా ఉండనుంది.

**డొక్కా సీతమ్మ జీవితం %-% సాకారమైన మాతృత్వం**

డొక్కా సీతమ్మ 1841లో తూర్పు గోదావరి జిల్లా, మండపేట గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి అనుపింది భవానీశంకరం, తల్లి నరసమ్మ. ఆమె తండ్రి గ్రామంలో 'బువ్వన్న' అని పేరొందినవారు. ఆయన అడిగిన ప్రతివారికి అన్నం పెట్టేవారు. తండ్రి చూపిన మార్గంలోనే సీతమ్మ నడిచారు. చిన్నతనం నుంచే ఆమె సేవాభావాన్ని పెంచుకున్నారు.

**సేవా పరిపూర్ణ జీవితం**

బాల్యంలోనే తల్లి మరణించడంతో, ఇంటి బాధ్యతలు సీతమ్మపై పడ్డాయి. పెళ్లి తర్వాత లంకగన్నవరానికి వెళ్లిన సీతమ్మ, తన భర్తతో కలిసి నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎవరైనా ఆకలితో ఉన్నారంటే వారికి తిండి పెట్టడం పుణ్యకార్యంగా భావించారు. వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భోజనం అందించారు. ఈ విధంగా ఆమె పేరు ఉభయ గోదావరి జిల్లాల్లో 'నిత్యాన్నపూర్ణ'గా మారిపోయింది.

**బ్రిటిష్ చక్రవర్తి నజరానా**

1903లో బ్రిటిష్ చక్రవర్తి 7వ ఎడ్వర్డ్ తన పట్టాభిషేకానికి డొక్కా సీతమ్మను ఆహ్వానించారు. కానీ ఆమె రావడానికి నిరాకరించారు. అయినా, బ్రిటిష్ అధికారులు ఆమె ఫోటోను పంపించాలని కోరారు. చివరకు ఆమె ఒప్పుకొని ఫోటో ఇచ్చారు. ఆ ఫోటోను పట్టాభిషేక వేడుకలో బ్రిటిష్ రాజు సోఫా మీద ఉంచి నమస్కరించారని చెబుతారు. ఇది ఆమె విశిష్టతకు నిదర్శనం.



**పవన్ కళ్యాణ్ ఆహార శిబిరాలు**

డొక్కా సీతమ్మ సేవా స్ఫూర్తిని గుర్తించి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆమె పేరుతో ఆహార శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇది నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆమె సేవా విరాళాలు, సహాయ కార్యక్రమాలు ఇప్పటికీ గుర్తింపు పొందుతున్నాయి.

**టాలీవుడ్‌లో బయోపిక్ ప్రాధాన్యత**


ఆమని ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ బయోపిక్‌కు ఫస్ట్ లుక్ విడుదలైంది. తెల్ల చీరలో, గుండుతో కుర్చీలో కూర్చొని ఉన్న ఆమని ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల 'నారి' అనే మహిళా ప్రధాన చిత్రంలో నటించిన ఆమె, ఇప్పుడు బయోపిక్‌లో నటిస్తూ ప్రేక్షకులను ఆకర్షిస్తున్నారు.

**జీవిత చరిత్రను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం**

డొక్కా సీతమ్మలాంటి మహనీయుల జీవిత చరిత్రను సినిమా రూపంలో తీసుకురావడం యువతకు గొప్ప స్ఫూర్తిని అందిస్తుంది. ఈ సినిమా ద్వారా ఆమె జీవితం, సేవా మార్గం మరింత ప్రాచుర్యం పొందనుంది. పాఠ్యాంశాల్లో ఇలాంటి వ్యక్తుల కథలను చేర్చడం ద్వారా యువతలో సేవా భావాన్ని పెంపొందించవచ్చు.

# బాంబే హైకోర్టును ఆశ్రయించిన హన్సిక...


**హన్సికపై గృహ హింస కేసు**
**గతంలో హన్సికపై ఫిర్యాదు చేసిన సోదరుడి భార్య**
**ఈ కేసులో హన్సిక, ఆమె తల్లికి ఇప్పటికే ముందస్తు బెయిల్ మంజూరు**
**ఈ కేసును కొట్టివేయాలంటూ తాజాగా హైకోర్టులో హన్సిక క్వాష్ పిటిషన్**



నటి హన్సిక మోత్వాని బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన గృహ హింస కేసును కొట్టివేయాలని ఆమె కోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సారంగ్ కొత్వాల్, జస్టిస్ ఎస్.ఎం. మోదక్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. హన్సిక సోదరుడి భార్య ముస్కాన్ జేమ్స్ గతంలో హన్సిక, ఆమె తల్లి జ్యోతి మోత్వానిపై గృహ హింస కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ధర్మాసనం ముస్కాన్ జేమ్స్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసింది.
హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వాని, టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్నారు. అయితే, కొన్ని కారణాల వల్ల వారు 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. ఆ తరువాత ముస్కాన్ జేమ్స్... హన్సిక, ప్రశాంత్, జ్యోతిలపై గృహ హింస చట్టం కింద ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదైంది.
గతంలో ముంబయి సెషన్స్ కోర్టు హన్సిక, ఆమె తల్లి జ్యోతిలకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ వారు బాంబే హైకోర్టును ఆశ్రయించారు.

# బాలీవుడ్ సీనియర్ నటుడు మనోజ్ కుమార్ కన్నుమూత

**ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**
**నటుడిగా, దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా మనోజ్ కుమార్‌లో విభిన్న కోణాలు**
**దేశభక్తి సినిమాల్లో ఎక్కువగా నటించడంతో 'భారత్ కుమార్' అని పేరు**
**1992లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించిన భారత ప్రభుత్వం**



బాలీవుడ్ సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్‌కుమార్ కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణానికి గల కారణం తెలియరాలేదు. మనోజ్ కుమార్ పలు విజయవంతమైన సినిమాల్లో నటించారు. 'పూరబ్ ఔర్ పాచిమ్', 'క్రాంతి', 'రోటీ, కపడా ఔర్ మకాన్' వంటి సినిమాలు ఆయనకు విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. దేశభక్తి చిత్రాల్లో ఎక్కువగా నటించడంతో ఆయనను 'భారత్ కుమార్' అని పిలుచుకునేవారు. ఒక జాతీయ చలనచిత్ర అవార్డు, ఏడు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. నటుడిగానే కాకుండా దర్శకుడిగా, స్క్రీన్ రైటర్‌గా, పాటల రచయితగా, ఎడిటర్‌గా భిన్న పార్శ్వాలు కలిగిన వ్యక్తిగా మనోజ్ కుమార్ పేరు సంపాదించుకున్నారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. అలాగే, 2015లో 'దాదాసాహెబ్ ఫాల్కే' అవార్డును అందుకున్నారు.




# కొడుక్కి రేసింగ్ పాఠాలు నేర్పుతున్న హీరో అజిత్...

ప్రముఖ నటుడు అజిత్ కుమార్ తన కుమారుడు అద్విక్‌కు రేసింగ్ పాఠాలు నేర్పుతూ కనిపించారు. అంతర్జాతీయ కార్ రేసింగ్‌లో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరం, చెన్నైలోని ఓ గో కార్ట్ సర్క్యూట్‌లో అద్విక్‌కు స్వయంగా రేసింగ్ మెళుకువలు నేర్పించారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దుబాయ్, యూరప్‌లో జరిగిన రేసింగ్‌లో పాల్గొన్న అనంతరం చెన్నైకి వచ్చిన అజిత్, నేరుగా నగరంలోని ఎంఐకేఏ గో కార్ట్ సర్క్యూట్‌కు వెళ్లారు. అక్కడ తన కుమారుడు అద్విక్‌కు రేసింగ్ గురించి వివరిస్తూ, పలు సూచనలు చేశారు. అజిత్ స్వయంగా డెమో ఇస్తూ, అద్విక్‌కు రేసింగ్ టెక్నిక్స్ నేర్పించారు. అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ తమ ఎక్స్ ఖాతాలో ఈ వీడియోలను, ఫోటోలను పంచుకుంది. అజిత్, ఆయన భార్య, కుమారుడు చెన్నైలోని ఎంఐకేఏ గో కార్ట్ సర్క్యూట్‌కు వచ్చినప్పుడు తీసిన చిత్రాలను పోస్ట్ చేశారు. "వేగం యొక్క అవసరాన్ని గ్రహించిన అజిత్ అండ్ ఫ్యామిలీ! స్వచ్ఛమైన రేసింగ్ పట్ల వారికున్న మక్కువను ఇది చూపిస్తుంది. ఎంఐకేఏ (మద్రాస్ ఇంటర్నేషనల్ కార్టింగ్ ఎరీనా), ఎంఐసీ (మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్)లకు ప్రత్యేక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు. వీడియోలో అజిత్ తన కుమారుడు డ్రైవర్ సీటులో కూర్చున్నప్పుడు మోకాళ్లపై కూర్చుని రేసింగ్ గురించి ఓపికగా వివరిస్తూ కనిపించారు. రేస్ ట్రాక్‌పై అద్విక్ వేగంగా దూసుకుపోతున్న వీడియోలు కూడా ఉన్నాయి. ఇది చూసిన అభిమానులు అజిత్‌ను, ఆయన తనయుడిని ప్రశంసిస్తూ కామెంట్లు చేస్తున్నారు. కాగా, అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ తమకు మద్దతు తెలుపుతున్న అభిమానులకు కృతజ్ఞతలు తెలిపింది. వారి ప్రోత్సాహానికి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని పేర్కొంది. అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ తమ %శ% ఖాతా ద్వారా అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ, "మీ ప్రేమ మరియు మద్దతుతో మేము మరింత ముందుకు సాగుతున్నాము. మీ ప్రోత్సాహానికి అజిత్ కుమార్ రేసింగ్ మరియు టీమ్ ఎల్లప్పుడూ కృతజ్ఞత కలిగి ఉంటాయి. రాబోయే రేసుల్లో గెలవడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని తెలిపింది. అజిత్ రేసింగ్ ట్రాక్‌లపై తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో దుబాయ్ రేసులో 991 కేటగిరీలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని దేశానికి గర్వకారణంగా నిలిచారు. ఆ తర్వాత ఇటలీలో జరిగిన 12హెచ్ ముగెల్లో కార్ రేసింగ్ ఈవెంట్‌లో కూడా మూడవ స్థానాన్ని పొందారు. రెండు విజయాలు సాధించిన అనంతరం, ఈ జట్టు త్వరలో బెల్జియంలో జరగబోయే పోటీకి సిద్ధమవుతోంది.




# 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'

## ఏప్రిల్ 18న విడుదల



నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమా ఏప్రిల్ 18న విడుదల కానుంది. ఈ విషయాన్ని సినిమా నిర్మాణ సంస్థ ఎన్టీఆర్ ఆర్ట్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో కనిపించనున్నారు. చాలాకాలం తర్వాత ఆమె మళ్లీ సినిమాల్లో నటించడంతో ఈ సినిమాపై అందరి దృష్టి నెలకొంది. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలు అదిరిపోయేలా ఉండబోతున్నాయని తెలుస్తోంది. కల్యాణ్ రామ్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అభిమానులు భావిస్తున్నారు'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి. ఈ సినిమా ఏప్రిల్ 18న విడుదల కానుండటంతో కల్యాణ్ రామ్ అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. విజయశాంతి ఈ సినిమాలో వైజయంతి ఐపీఎస్ అనే పాత్రను పోషించడం ప్రేక్షకులలో మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో విజయశాంతి నటించిన సూపర్ హిట్ చిత్రం కర్తవ్యంలో ఆమె పోషించిన పాత్ర పేరు కూడా వైజయంతి ఐపీఎస్ కావడం విశేషం. అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాలో నందమూరి కల్యాణ్ రామ్, విజయశాంతితో పాటు సోహైల్ ఖాన్, సయీ మంజ్రేకర్, శ్రీకాంత్, పృథ్వీరాజ్ ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదల కానుంది. ఈ విషయాన్ని సినిమా నిర్మాణ సంస్థ ఎన్టీఆర్ ఆర్ట్స్ అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాలో సీనియర్ నటి విజయశాంతి కీలక పాత్రలో కనిపించనున్నారు. చాలాకాలం తర్వాత ఆమె మళ్లీ సినిమాల్లో నటిస్తుండటంతో ఈ సినిమాపై అందరి దృష్టి నెలకొంది. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది.

# ఓ భామ అయ్యో రామ చిత్రం టైటిల్ సాంగ్ విడుదల




యంగ్ టాలెంట్ సుహాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా రొమాంటిక్ కామెడీ 'ఓ భామ అయ్యో రామ' మీద అంచనాలు పెరిగిపోతున్నాయి. మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ సినిమా ద్వారా తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకత్వం వహిస్తుండగా, హరీష్ నల్ల వీ ఆర్ట్స్ పతాకంపై నిర్మిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ద్వారా విడుదల చేయనున్నారు. ఈ వేసవిలో సందడి చేయనున్న ఈ చిత్ర టీజర్‌ను ఇటీవలే విడుదల చేశారు. టీజర్ చూసిన ప్రేక్షకులు సుహాస్ కొత్త లుక్, కథా కథనంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు రొమాంటిక్ ఎలిమెంట్స్ ఇందులో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమా టైటిల్ సాంగ్ 'ఎలాగుండే వాడ్నే ఎలాగా అయిపోయానే.'అనే లిరికల్ వీడియోను గురువారం విడుదల చేశారు. శ్రీ హర్ష ఈమని అందించిన సాహిత్యానికి శరత్ సంతోష్ స్వరాలు జతకలిశాయి. సంగీత దర్శకుడు రథన్ కంపోజ్ చేసిన ఈ పాటను మెయిన్ మాస్టర్ స్టైలిష్ కొరియోగ్రఫీతో ముస్తాబుచేశారు."ఇది పూర్తిగా యూత్‌ఫుల్‌గా సాగే సాంగ్. హీరో హీరోయిన్ ఎనర్జీకి మరింత కిక్కిచ్చేలా ఉంటుంది. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకునేలా ఉంటుంది. తప్పకుండా మంచి సినిమాను ప్రేక్షకులకు అందిస్తాం."అని విశ్వాసం వ్యక్తం చేశారు."రథన్ ఈ లవ్‌స్టోరీకి అద్భుతమైన సంగీతాన్ని అందించాడు. సినిమాలోని ఆరు పాటలూ వేరువేరుగా ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తాయి. తాజా లిరికల్ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. కథ, సంగీతం, హీరో–హీరోయిన్ కెమిస్ట్రీ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్తాయి. ప్రేక్షకులు ఈ వేసవిలో కూల్ ఎంటర్‌టైన్‌మెంట్ అనుభవించనున్నారు!" అని చెప్పారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: картинки telugurastram2016@gmail.com, Phone No. 8074368339